

చందమామ
నవంబర్ 1985
2.50



[illegible]

[illegible]

[illegible]



క్లియరసిల్,
మొటిమల్ని
పోగొడుతుంది,
దాంతో బాటే వాటిని
పోకుండా చేస్తుంది.



క్లియరసిల్

మొటిమల్ని పోగొట్టేందుకు ప్రత్యేకమైన చికిత్స-ఎక్కువ ప్రభావంతో పని చేసేది.

మళ్ళీ మళ్ళీ తిరిగి చూస్తారు జనం
సూపర్ రిన్‌తో తళతళలాడే
ఆ తెల్లదనం



సూపర్ రిన్‌తో తళతళలాడే తెలుపు

మరే ఖరీదైన డిటర్జెంట్ బిళ్ళ చేసే దానికంటే తెలుపు.

హిందుస్తాన్ లీవర్ వారి ఉత్పత్తి

చందమామ

సంస్థాపకులు : "చక్రపాణి"
సంపాదకులు : నాగిరెడ్డి

ఈ నెల-బేతాళకథ ["[illegible]"]కు ఆధారం, "[illegible]" రచన. ఏ విద్యలో అయినా అసమాన పాండిత్యం గడించడం, కష్టమయిందికే సాధ్యమవుతుంది. అలాంటి పాండిత్యంతోపాటు వినయగుణం కూడా గలవాళ్ళు మహావ్యక్తులు సంఘంలో ఉంటారు. ఈ విషయం, "[illegible]" అన్న కథలో చక్కగా నిరూపించబడింది.

అమరవాణి

[illegible]

[illegible]

[[illegible]]

సంపుటి 77 డిసెంబర్ '85 సంచిక 6

విడి ప్రతి : [illegible] సంవత్సర చందా : [illegible]



చందమామ

విజ్ఞాన వినోదాలు విరజిమ్మే మాసపత్రిక

* చందమామ మన పురాణ, సాహిత్య రత్నాలను క్రమపద్ధతిలో అందిస్తుంది.
* సువిశాల దృక్పథంతో, ప్రపంచ సాహిత్యంలోని అద్భుత కావ్యగాథలను సులభమైన భాషలో తెలియజేస్తుంది.
* సుస్మితహాస్యం, విజ్ఞాన వినోదాత్మకమైన చక్కని కథలతో పాఠకులను ఆకట్టుకుంటుంది.
* మన పురాణగాథలను సాధికారంగా అందజేస్తుంది.
* వినోదాత్మకమైన కబుర్లతో, లోకజ్ఞానం కలిగించే శీర్షికలతో చదువరులను అలరిస్తుంది, చందమామ.
* చందమామ మీ జీవితాలలోనే కాదు, మీ బంధుమిత్రుల జీవితాలలోనూ నిర్మాణాత్మకమైన పాత్ర వహించగలదు. మీ ప్రియమిత్రులకు చందమామను బహూకరించండి.

బాలల కోసం ఉద్దేశించబడిన చందమామ, పాఠకుల యువహృదయాలతో వెలుగొందటానికి దోహదం చేస్తుంది.

ఈ పదమూడు భాషలలో ఏ భాషలోనైనా చందమామ చందాదారులుగా చేరండి:

తెలుగు, తమిళం, హిందీ, ఇంగ్లీషు, అస్సామీ, బెంగాలీ, గుజరాతీ, కన్నడం, మలయాళం, మరాఠీ, ఒరియా, పంజాబీ, సంస్కృతం.

సంవత్సర చందా: రూ. 30-00.

ఏ భాష చందమామ కావాలో తెలియజేస్తూ మీరు చందా పంపవలసిన చిరునామా:

డాల్టన్ ఏజెన్సీస్
చందమామ బిల్డింగ్స్
వడపళని, మద్రాసు-600 026.

చందమామ కబుర్లు





అతి పెద్దదైన నక్షత్రమండలం!



మీకు తెలుసా?

పురాణగాథలు :

ఇంద్రద్యుమ్నుడు

[illegible]





దొంగచేసినమేలు

కనకమ్మ, కనకయ్య భార్యాభర్తలు. వాళ్ల పెళ్లి కలిసినట్టుగానే, బుద్ధులు కూడా ఒకటే. ఇద్దరిదీ దొంగబుద్ధే. పెళ్ళయిన కొత్తలో, భార్య చీర తెమ్మంటే, కనకయ్య బట్టలకొట్టులోంచి తెలివిగా ఒక చీర దొంగిలించి తెచ్చాడు. ఈ సంగతి తెలుసుకున్న కనకమ్మ, భర్త ప్రయోజకత్వానికి ఎంతగానో మురిసిపోయింది.


ఆనాటి నుంచి ఇద్దరూ కూడబలుక్కుని చిన్నా పెద్ద దొంగతనాలు ప్రారంభించారు. అందుకు అద్దె ఇళ్ళల్లో చేరి, తమ దొంగతనం బయటపడుతుందన్న అనుమానం కల్గగానే, మరొక అద్దె ఇంటికి చేరేవారు.

కనకమ్మ కొత్తగా అద్దె ఇంట్లో చేరగానే, పెరట్లో పూసిన ఏ పువ్వులో అందంగా దండ గుచ్చి, పక్క ఇంటావిడ దగ్గిరకు పట్టుకుపోయి, "మహాలక్ష్మిలా ఉన్నావు, వదినా! నీకిస్తే పుణ్యం అని యీ దండ తెచ్చాను," అంటూ చెలిమి కలిపేది.

తరవాత కొంతసేపు కబుర్లాడి, వీలు చిక్కగానే ఏ పళ్ళెమో, చెంబో, గిన్నో కొంగులో దాచి, అదమరుపుగా ఇంటికి తీసుకుపోయేది.

ఇప్పుడు కొత్తగా వచ్చిచేరిన ఇంటి చుట్టుపక్కల ఇళ్ళల్లో కనకమ్మ చాలా చిల్లర దొంగతనాలు చేసింది. ఒకనాటి మధ్యాహ్నంవేళ అమ్మలక్కలంతా కూర్చుని పిచ్చాపాటీ మాట్లాడుతూండగా కనకమ్మ, "నేను వచ్చిచేరిన కొత్తలో లేవుగాని, ఇప్పుడు ఇక్కడ దొంగతనాలు మొదలయినై. మొన్న మా ఆయన పంచె పోయింది. నిన్న బావి దగ్గిర పెట్టిన ఒక ఇత్తడిపాత్ర పోయింది," అన్నది.

మాచిరాజు కామేశ్వరరావు



ఆ మాటలు విన్న మిగతావాళ్లు కూడా, తమ ఇళ్ళల్లో ఏవో వస్తువులు పోయినట్టు చెప్పారు.

"మనం అలా చూస్తూ ఊరుకుని లాభం లేదు. మరి జాగ్రత్తలో మనం వుండాలి. ఆ దొంగమ్మ, ఈ నెల తిరక్కుండానే నేను తప్పక పట్టిస్తాను," అన్నది కనకమ్మ.

ఆ విధంగా దొంగతనాల ప్రసక్తి తానే ముందు తెస్తే, తన మీద ఎవరికీ అనుమానం రాదని, ఆమె నమ్మకం. కనకయ్య ఆ దొంగ సరుకు పట్నంలో అమ్మి, ఆ డబ్బుతో బేరాలు ఆడి, ఇంటికి తిరిగొస్తూండేవాడు.

ఒకనాడు కనకమ్మ, భర్తతో, "నీకు మనస్ఫూర్తిగా ఒళ్ళొంగడం లేదు. ఏం సంపాయించినా, నేనే సంపాయించాలి," అన్నది కోపంగా.

"అంతకూ నన్నేం చేయమంటావో చెప్పు!" అన్నాడు కనకయ్య విసుగు విసురుతూ.

"పక్కింటి పార్వతమ్మ వాళ్ళ పెరట్లో, అమృతపాణి అరటిగెల అప్పుడిప్పుడే రంగు తేలుతున్నది. ఈ రాత్రి బాగా పొద్దుపోయిన తరవాత వెళ్ళి, మనం రహస్యంగా ఆ గెల కోసుకువచ్చేద్దాం. ఆ గెల్లో వందపళ్ళకు పైగానే వుంటవి," అన్నది కనకమ్మ.

"అలాగే కోసుకువద్దాం," అన్నాడు కనకయ్య ఉత్సాహంగా

ఆనాటి అర్ధరాత్రివేళ కనకయ్య కత్తి పట్టుకుని, పార్వతమ్మ ఇంటి పెరట్లోకి మురుగుగోడ మీదుగా దూకాడు. అతను గెల కోసి, దాన్ని గోడ మీదుగా కనకమ్మకు అందించి, తిరిగి గోడ దూకి తన ఇంటి ఆవరణలోకి చేరాడు. గెలను ఇద్దరూ మోస్తూ ఇంట్లోకి తీసుకుపోయి, తలుపులు మూసుకున్నారు.

కనకమ్మ దాన్ని ఒక గోతంలో వేసి అటక మీదికి చేర్చింది. తరవాత ఇద్దరూ తృప్తిగా నిద్రపోయారు.

అయితే, తెల్లవారుతూనే కనకయ్య పెట్టిన కేకలకు కనకమ్మ అదిరిపడి లేచింది. మొత్తం ఇల్లంతా చిందరవందరగా వున్నది. వీధి తలుపులు రెండూ బార్లా తెరిచి వున్నవి. దొంగతనం జరిగిందను కుంటూ కనకమ్మ ఆదుర్దాగా మెడను తడుముకున్నది. అక్కడ వుండవలసిన బంగారు గొలుసు లేదు. ఆమె కెవ్వు మన్నది.

అంతలో కనకయ్య మూత తెరిచి వున్న డబ్బుల పెట్టె అడుగున కొంతసేపు వెతికి, "అయ్యో!" అంటూ పెద్దగా అరిచి, "ఏమేవ్, ఇంట్లో దాచిన మూడువేల రూపాయలూ దొంగ ఎత్తుకుపోయాడు." అన్నాడు.

వాళ్ళ కేకలు విని ఇరుగుపొరుగు ఇళ్ళల్లోనివాళ్ళు పరుగెత్తుకుంటూ అక్కడికి వచ్చారు.

కనకమ్మ గోలు పెడుతూ, "మిగిలిందేమీ లేదు. ఇల్లంతా గుల్లయిపోయింది!" అని జుట్టు పీక్కోసాగింది.

ఆ వచ్చినవాళ్ళలో పక్క ఇంటి పార్వతమ్మ కూడా వున్నది. ఆమె గది మధ్య గోడకు ఆనివున్న అమృతపాణి గెలను చూసి నిర్ఘాంతపోయింది. "తెల్లవారుతూనే పెరట్లోని అరటి చెట్టుకు గెల లేక పోవటం చూసి చాలా బాధపడ్డాను. మరి, అంతలో యిది మీ ఇంట్లోకెలా వచ్చింది?" అని కనకయ్యా, కనకమ్మలను అడిగింది.



వాళ్ళు అటక మీద వుండవలసిన గెల కిందికి ఎలా వచ్చిందో అంతుబట్టక విస్తు ముఖాలు పెట్టారు. పార్వతమ్మ గెలలో ఒక అరటిగాయకు గుచ్చిఉన్న కాయితాన్ని చూసి ఆశ్చర్యపోతూ దాన్ని ఊడలాగింది. అందులో రాసి వున్నదాన్ని ఆమె ముందుగా చదువుకుని, తరవాత అందరికీ చదివి వినిపించింది—

అంతకాలంగా నేను నిరుద్యోగినే కాని, దొంగను కాను. ఉద్యోగ ప్రయత్నంలో ఊళ్ళు తిరుగుతూ, రాత్రి పొద్దుపోయి, యీ వీధిన వెళుతూండగా, పొరుగింటి అరటిగెల దొంగిలిస్తున్న మీరు కంట బడ్డారు. వెంటనే నేను, మీ ఇంట్లో దూర బడి వంటగదిలో రహస్యంగా నక్కి కూర్చున్నాను. తరవాత మీ సంభాషణ అంతా విన్నాను. మీ దొంగబుద్ధి నలుగురికీ తెలిసేందుకుగాను అరటిగెలను అటక మీద నుంచి దించి, గోడకు ఆనించాను. మీది కష్టార్జితం కాదు; దొంగిలించిన డబ్బు. అందుకని ఇనప్పెట్టె అడుగున దాచిన ఆ డబ్బు తీసుకుపోతున్నాను. దీనితో ఏదైనా ఒక వ్యాపారం చేస్తా. మర్యాదగా బతకదలిచాను.

పార్వతమ్మ ఉత్తరం చదవటం పూర్తి చేయగానే, అక్కడ చేరినవాళ్ళందరూ కనకయ్య, కనకమ్మలను గట్టిగా చీవాట్లు పెట్టి, "మిమ్మల్ని ఖైదులో వేయించవలసింది. కాని, మీరు దొంగతనాల ద్వారా కూడబెట్టినదంతా పోగొట్టుకున్నారు. అందుకే దయతలచి వదిలేస్తున్నాం. ఇకనైనా బుద్ధిగా బతకండి!" అని అక్కడ దొరికిన తమ తమ సామాను తీసుకుని వెళ్ళిపోయారు.

అంత జరిగాక, కనకయ్యా, కనకమ్మలు యిక ఆ వీధిలో వాళ్ళకు ముఖం చూపించలేక, ఆ రాత్రికిరాత్రే ఇల్లు ఖాళీ చేసి ఎవరికీ చెప్పకుండా ఎటో వెళ్ళిపోయారు.

పేరు తెలియని దొంగ తమకు చేసిన మేలును, ఆ వీధివాళ్ళంతా చాలా రోజుల పాటు చెప్పుకున్నారు.



అనుమానాల రాజు

చంద్రనగరాన్నేలే సుందరవర్మ అనే రాజుకు, మొదటి నుంచి అనుమానాలు ఎక్కువ వుండేవి. అయితే, [illegible], అది మరి [illegible], మంత్రి అతని [illegible] తీరుస్తూ వుండేవాడు.

ఒకసారి రాజా, మంత్రి మరి కొందరు పరివారంతో ఉద్యానవనంలో విహరిస్తూండగా, అక్కడ [illegible] పక్షి కనిపించింది. రాజా [illegible] దాని పక్షను చెట్టు [illegible], "ఈ పక్షి పేరు ఏమిటి?" అని అడిగాడు.

అక్కడ వున్నవారిలో ఎవరూ చెప్పలేకపోయారు. అయితే, ఒకడు ముందుకు వచ్చి, "అది కొత్త పక్షిగదా, ప్రభూ! దాని పేరేమిటో దాన్నే అడగాలి," అన్నాడు.


"నాకు చెప్పాలి," అంటూ రాజా తన మెడ లోంచి ఒక హారం తీసి వాడికిచ్చి, పక్షిని పట్టమన్నాడు. అది పట్టలేదు. అంతలో ఒకడు, "ప్రభూ, పక్షుల [illegible] తెల్సుగదా! మీరు అడిగినా, దానికి [illegible]," అన్నాడు.


దాని జవాబుకు మెచ్చుకుని రాజా, వాడికి మరొక కంఠహారం బహూకరించాడు. పక్షిని [illegible], అక్కడ వున్నవాళ్ళు [illegible] ఎగిరిపోయింది, మంత్రి [illegible] పక్షిని [illegible].

పక్షి ఎగిరిపోవటం చూసి రాజా బాధపడుతూండగా మంత్రి అతనితో, "దాని పేరు తెలియదు, మాట వినలేదు. అలాంటిది మన దగ్గరెందుకు? ఎగిరిపోవటమే మేలు," అన్నాడు.

"[illegible]! మంత్రిగారు [illegible]!" అంటూ రాజా తన మెడలోని రత్నాలహారం తీసి మంత్రి మెడలో వేశాడు!

—ఆర్. దేవి





ఉన్నతుడు

కేయూరదేశాన్ని పాలించే మాణిక్యవర్మ ఆస్థానంలో, గంగాధరమిశ్రుడనే కవి వుండేవాడు. ఆయన రాజుకు బాల్య మిత్రుడు. ఎన్నో చక్కని కావ్యాలు రాసి, సాహిత్యప్రియుడైన మాణిక్యవర్మకు మరింత సన్నిహితుడయ్యాడు.

ఒకసారి మాణిక్యవర్మ రానున్న తన జన్మదినోత్సవంనాడు, రాజ్యంలోని ఒక గొప్ప కవిని మాన్యాలూ, అగ్రహారాలూ యిచ్చి సన్మానించాలనుకున్నాడు. ఆ సన్మానం ఎవరికి జరిగేది, జన్మదినోత్సవం నాటికి కొంచెం ముందుగా తెలియచేయ బడుతుందని ప్రకటించాడు.

అది జరిగిన కొద్ది రోజుల తరవాత, ఒకనాడు గంగాధరమిశ్రుడు తన యింటి కొందరు కవిమిత్రులతో గోష్ఠి జరుపుతూండగా, సుధాకరుడనే పండితుడు, "విరించిపట్నంలో వుండే సర్వజ్ఞుడంతటి తనే కవిని మహారాజా సన్మానించదలంచి నట్టు నాకు తెలిసింది. ఈ సంగతి ఆయన నాకు తెలియచేస్తూ, తన జన్మదినం నాటికి రావలసిందిగా మహారాజా మనిషి ద్వారా కబురు చేశారు," అన్నాడు.

"అది నమ్మశక్యంగా లేదు. మహారాజా సన్నిహితులైన గంగాధరుడికి తెలియని సంగతి, నీకు తెలియటం ఆశ్చర్యంగా వున్నది," అన్నాడొక కవి.

"మహారాజుగారు విరించిపట్నానికి పంపిన భటుడిభార్య, మా ఇంటిపని చేసే దాసికి స్నేహితురాలు. ఈ సంగతి దాని ద్వారా తెలిసింది," అన్నాడు సుధాకరుడు.

ఈ వివరాలు విన్నాక గంగాధర మిశ్రుడికి చెప్పరానంత ఆవేశం కలిగింది. కవులంతా వెళ్ళిపోయాక, ఆయన రాజా మాణిక్యవర్మ దగ్గిరకు వెళ్ళి, "తమరు జన్మదినోత్సవంనాడు సత్కరించదలచే

కవి విషయంలో ఒక నిర్ణయానికి వచ్చి నట్టు, నగరంలో వదంతి లేచింది. ఆ మనుషైన కవి ఎవరో నేను తెలుసుకో వచ్చా?" అని అడిగాడు.

మాణిక్యవర్మ నవ్వుతూ, "నా ప్రాణ మిత్రుడివైన నీకు, యీ విషయం ముందే తెలియ చెయ్యవలసింది! విరించిపట్ట ణంలో వుండే వ్యర్థకుంతలు అనే కవిని సత్కరించదలిచాను," అన్నాడు.



గంగాధరమంత్రి ఒకటి, రెండు క్షణాలు మౌనంగా వూరుకుని, "ప్రభూ, యీ సత్కారం నాకే లభిస్తుందని, నగరంలో అంతా విశ్వసించారు. తమ నిర్ణయాన్ని ప్రశ్నించడం కాదు; తమ వద్ద నాకు గల చనువుకొద్దీ అడుగుతు న్నాను. ఈ సత్కారం నాకు జరగక పోవడానికి గల కారణం తెలుసుకో వచ్చా?" అన్నాడు.

మాణిక్యవర్మ పెద్దగా నవ్వి, "నేను ఒక కవి వ్యక్తిగత ప్రతిభను, మరొక కవితో పోల్చి, యీ నిర్ణయానికి రాలేదు. నువ్వు, నా దృష్టిలో ఎప్పటికీ మహాకవివే. నాకు వ్యర్థకుంతలుడు రాసిన కొన్ని కావ్యాలు చదివే అవకాశం కలిగింది. అతడు ప్రతిభావంతుడైన కావ్యకర్త. అలాంటివాడు రాజాశ్రయం కోరక, ఏదో ఒక మారుమూల పట్టణంలో కాలం గడుపు తున్నాడు. అతణ్ణి సన్మానించడం, రాజుగా నా, బాధ్యత అనిపించింది," అన్నాడు.

గంగాధరమంత్రి ఏదో చెప్పబోతూం డగా, ఒక భటుడు అక్కడికి వచ్చి, "మహాప్రభూ, విరించిపట్టణం నుంచి వచ్చిన వ్యర్థకుంతలు అనే ఆయన, తమ దర్శనం కోరుతున్నాడు," అన్నాడు.

ఆ వెంటనే గంగాధరమంత్రి, "మహారాజా, ప్రభూ! ఏ అగ్రహారం లభించబోతున్నదని తెలియగానే, ఆ కవి ఎంత హుటాహుటిగా నగరానికి వచ్చాడో," అన్నాడు హేళనగా.

మాణిక్యవర్మ భటుడితో, వ్యర్థకుంత లుడిని లోపలికి పంపవలసిందిగా

చెప్పాడు. అతను రాగానే రాజు, ''మీరు మహాకవిగా యింత దూరప్రయాణం చేసి వచ్చేదానికి కారణం ఏమిటి? సన్మానానికి యింకా పది రోజుల వ్యవధి వున్నది కదా! ఆ సంగతి మేము పంపిన భటుడు మీకు సరిగా చెప్పలేదా?'' అని అడిగాడు.


ఆ ప్రశ్నకు సర్వజ్ఞకుంతలుడు నివ్వెర పోయి, ''నా రాక ఏదైనా అపార్థం కలిగిస్తే, క్షమించండి. నేను వచ్చిన కారణం— ఈ సన్మానం నా కెందుకు చేయబోతు న్నారో, ముందుగా తెలుసుకుందామని,'' అన్నాడు.

ఈ ప్రశ్న విని మాణిక్యవర్మ ఆశ్చర్య పోయి, ''సన్మానం తన కెందుకు చెయ్యబ డిందో తెలుసుకోవాలనుకునే వారుండడం సహజం. కాని, సన్మానం నా కెందుకు చేస్తున్నారు, అని ప్రశ్నించే, మీలాటి వారి గురించి ఏమనుకోవాలో, నా కర్థం కావటం లేదు!'' అన్నాడు.

అప్పుడు సర్వజ్ఞకుంతలుడు వినయంగా, ''ప్రభూ, గంగాధరమిశ్రుడి వంటి ప్రసిద్ధు లైన మహాకవి, మీ ఆస్థానంలో వున్నాడు. నేను అనామకుణ్ణి; తమకు అపరిచితుణ్ణి. అటువంటి నన్ను సన్మానించబోతున్నారు. అందుకు తమకు చెప్పే కారణాలేమిటో నాకు తృప్తికలిగించితేతప్ప. లేకపోతే యీ సన్మానానికి నేను అంగీకరించ లేను.'' అన్నాడు.

మాణిక్యవర్మ ఏం జవాబివ్వడమా అని ఆలోచిస్తున్నంతలో, గంగాధరమిశ్రుడు, సర్వజ్ఞకుంతలుడితో, ''మీరు మహాకవిగా అభివర్ణిస్తున్న, ఆ గంగాధరమిశ్రుణ్ణి నేను! సరిగా మీ ప్రతిభ నేను ఎరగను. కాని, మహారాజుగారి సమక్షంలో, మీరు వెలు వరించిన అభిప్రాయాల ద్వారా, నాకన్న మీరు ఉన్నతులని గ్రహించాను. అందు వల్ల, మీరే సన్మానార్హులు!'' అన్నాడు.

మాణిక్యవర్మ, గంగాధరమిశ్రుడి మాటలు విని పరమానందం చెందాడు. ఆయన తన జన్మదినోత్సవం నాడు సర్వజ్ఞ కుంతలుడితోపాటు, గంగాధరమిశ్రుణ్ణి ఘనంగా సత్కరించాడు.




కంచుకోట

13

[చంద్రవర్మా, జాపాలీ కంఖుని మంత్రగృహం వున్న కొండ మీదికి వెళ్ళారు. అక్కడ జాపాలి కోసం చంద్రవర్మా, జాలేరుడూ కలిసి చిన్న అల్లు కట్టారు. చంద్రవర్మ మర్నాటి ఉదయం అరణ్యంలో ప్రవేశించాడు. అక్కడ అతనికి ఒక అనప గొలుసు దొరికింది. ఆ వెంటనే ఒక దయ్యప్పు కుక్క, మెరుగుతూ అతని మీదికి రాసాగింది. తరవాత—]

దయ్యప్పు కుక్క, అతి భయంకరంగా నోరు తెరిచి, తన కంఠాన్ని ఒడిసిపట్టేం దుకు దెంగున మీదికి వురికేంతలో, చంద్ర వర్మ తన కత్తి మొనతో దాని గుండెల మీద పొడిచేందుకు తల వంచి వేగంగా ముందు కొక అడుగు వేశాడు. సరిగ్గా అదే సమయంలో అతని ఎడమ చేతగల అనపగొలుసు ధళ్ళుమని దయ్యప్పు కుక్క తల మీద గట్టిగా తగిలింది. వెంటనే కుక్క ఎగిరి అల్లంత దూరాన వెల్లకిలా పడిపోయింది.

చంద్రవర్మ మెరుపులా గిరుక వెను దిరిగి చీకరంగా అరుస్తూ, దయ్యప్పు కుక్కను సమీపించబోయేంతలో, అది లేచి నిలబడి ఒక్క తృటికాలం చంద్ర వర్మ చేతిలో వున్న అనప గొలుసుకేసి చూసి, భయంతో వెనుదిరిగి పొదలదగ్గిరకు పరిగెత్తి, తోక ఆడిస్తూ నిలబడింది.



దయ్యపు కుక్కలో వచ్చిన యీ వింత మార్పు చూస్తూనే చంద్రవర్మ చాలా ఆశ్చర్యపడ్డాడు. అతను తన చేతిలో వున్న జనప గొలుసుకేసి ఒకసారి చూసుకుని దాన్ని దయ్యపు కుక్క నిలబడి వున్న చోటకు విసిరి వేశాడు. దయ్యపు కుక్క ఆ గొలుసును ఒకసారి వాసన చూసి, దాన్ని నోట కరుచుకుని చంద్రవర్మ దగ్గరకు వచ్చి, తోక ఊపుతూ నిలబడింది. ఈ సంఘటనతో చంద్రవర్మకు ఆ జనప గొలుసులో ఏదో ప్రభావం వున్నట్టు అర్థమైంది. అతను ఆ గొలుసును కుక్క నోటి నుంచి తీసుకుని ఒక కొసను దాని మెడకు బిగించాడు.

కుక్క ఒకసారి చుట్టూ కలయచూసి, పెద్దగా మొరుగుతూ చంద్రవర్మను దారి తీసి గుంజసాగింది. అది తనను ఎక్కడికో తీసుకుపోదలుచుకున్నదని గ్రహించిన చంద్రవర్మ, ధైర్యంగా దాని వెంట నడవసాగాడు. అప్పటికి చంద్రవర్మకు అది కుక్క రూపంలో వున్న ఏ రాక్షసుడో కాదని, నిజమైన కుక్కే అయివుంటుందన్న నమ్మకం కలిగింది.

కుక్క మొక్కలపొదల మధ్యగా కొంత దూరం నడిచి, చంద్రవర్మను ఒకానొక కొండగుట్ట మీదికి తీసుకువచ్చింది. ఆ గుట్ట దిగువగా వున్న పల్లంలో, ఒక సెలయేటి పక్కన చిన్న గుడిసె ఒకటి చంద్రవర్మ కంటబడింది. బహుశా, ఆ గుడిసెలో కుక్క యజమాని నివసిస్తూ వుంటాడని, తనను కుక్క అతని దగ్గరకు తీసుకుపోతున్నదని చంద్రవర్మ ఊహించాడు. ఆ వెంటనే అతను తన చేతి గొలుసును కూడా కుక్క మెడకు చుట్టి దాని వెనకగా కొండ గుట్ట మీది నుంచి దిగి సెలయేటి అంచునే నడుస్తూ గుడిసెను సమీపించాడు.

గుడిసెలో నుంచి ఎవరూ బయటికి రాలేదు. కుక్క పెద్దగా మొరుగుతూ గుడిసెలోకి పోయి, అంతలోనే బయటికి వచ్చి చుట్టూ కలయచూడసాగింది. ఈ



గుడిసెలో ఎలాంటి వ్యక్తి నివసిస్తున్నారో, అనుకుంటూ చంద్రవర్మ జాగ్రత్తగా గుడిసెలోకి వెళ్ళాడు.

లోపల ఎవరూ లేరు. ఒక మూలగా ఒక కుక్కిమంచం వున్నది. మరోవైపున గోడవారగా చిన్న పొయ్యి, దాని ముందు రెండు మూడు పాత కుండలూ, చిన్న మట్టిపాత్రలు కొన్ని వున్నవి. ఇంటి వాసాలకు వేలాడుతున్న ఒక తాడు మీద ఒక గొంగళి, చినిగిపోయిన కొన్ని బట్టలూ వున్నవి.

ఈ గుడిసెలో ఎవరో ముసలివాడు నివసిస్తున్నాడని చంద్రవర్మ భావించాడు. కాని, అంతలోనే అతడి కొక అనుమానం కలిగింది. ఇంత భయంకరారణ్యం మధ్య ఆ ముసలివాడు కాలం గడపవలసిన అవసరం ఏం కలిగింది? వీడెవడైనా మరొక మాంత్రికుడా?

చంద్రవర్మకు యీ అనుమానం కలగ్గానే, అతడు చప్పున ముందుకు నడిచి, పొయ్యి దగ్గిర వున్న కుండలను సమీపించి, వాటిని పరీక్షించి చూడ సాగాడు. వీడెవడైనా నరమాంస భక్షకు డైతే, ఆ కుండల్లో మానవాస్థికలు దొరక వచ్చునని అతడి ఊహ.

చంద్రవర్మ తన పనిలో నిమగ్నుడై వుండగా హఠాత్తుగా వెనకనుంచి హెచ్చరిక వినబడింది: "ఉన్నచోటు నుంచి కదలకు. కదిలేందుకు ప్రయత్నించావో... వెన్నులో ఈ బాకు దిగుతుంది! వెను తిరిగి చూడకుండా, నా ప్రశ్నలకు జవాబు లివ్వాలి."

చంద్రవర్మకు ముచ్చెమటలు పోసినై. ఎలాంటి శత్రువు నుంచి తనకు ప్రమాదం రానున్నదో చూసేందుకైనా అవకాశం లేదు. బహుశా, తన వీపువెనక నిలబడి వున్న ఆ శత్రువు, ఈ బాకు వెన్ను మీదికి గురిచేసి వుంటాడు. కనుక, వెనుదిరిగేందుకు ప్రయత్నించటం వృథా.

"నేను నీకు శత్రువును కాను, మిత్రుణ్ణి! నా ముఖం చూస్తే ఆ సంగతి

గ్రహించగలవు." అన్నాడు చంద్రవర్మ భయాన్ని కప్పిపుచ్చుతూ.

"మర్మా? నాకు మిత్రుడివా...వి," అన్నాడు వెకిలి నవ్వు నవ్వుతున్న వ్యక్తి. తరవాత ఓ క్షణకాలం ఆగి, "నీతోపాటు వచ్చిన రాక్షసులు ఎక్కడ?" అని ప్రశ్నించాడు.

"రాక్షసులా?" అంటూ చంద్రవర్మ ఆశ్చర్యపోయాడు, "నేను యీ అరణ్యంలో ఒంటరిగానే తిరుగుతున్నాను. క్రితమెక్కడ వెళ్లి నీ దయ్యపు ఉక్కుకు ఆహారం కాకుండా తప్పు. ఒక జనపగ గూబను కాపాడింది. ఆ ఉక్కు దారి చూపగా, నేనిక్కడికి వచ్చాను." అన్నాడు చంద్రవర్మ.

"ఆ జనపగ గూబయే నీ ప్రాణాన్ని కాపాడిందనేదాంట్లో సందేహం ఏమీ లేదు. ఆ గూబనే నా కొడుకు ఉక్కు మెడకు కట్టి దానిని వెంటబెట్టుకుని అరణ్యంలో తిరుగుతూండేవాడు. వాణ్ణి రాక్షసులు పట్టుకుపోయినప్పుడు, ఆ గూబ ఈ అరణ్యంలో ఎక్కడో పడి పోయింది. అది నీ చేతిలో వుండటం వల్ల, నీవు తన యజమానికి మిత్రుడివని భావించి ఉక్కు నిన్ను చంపకుండా వదిలింది. అంతకీ నా కొడుకు బతికే వున్నాడా? లేక రాక్షసులు వాణ్ణి చంపినారా?" అన్నాడా వ్యక్తి.

చంద్రవర్మకు అంతా అయోమయంగా వున్నది. ఏడాదిగా తనను రాక్షసులను




ఉంటున్నారు. తన కొడుకుకు పట్టిన దుర్గతికి కారకులైన రాజభటులలో తను ఒకడని అతడు భావిస్తుండటంవల్ల, తన నెత్తి మీద ఇలా ఉరికొసు గురిచేసి వుంటాడు. ఈ ప్రమాదం నుంచి తప్పించుకుని బయటపడటం ఎలా?

చంద్రవర్మకు ఈ ప్రమాదపరిస్థితుల్లో తప్పించే ఒక ఉపాయం తోచింది. అతడు తన నడుము నుంచి వేలాడుతున్న కత్తిని చూపుతూ, "అయ్యా, మీ రెవరో గాని, నన్ను గురించి అపోహపడుతున్నట్టున్నారు. నేను మీ కొడుకును పట్టుకుపోయిన రాజభటుల్లో వాణ్ణి కాను. మీరు చెప్పే రాజెవరో కూడా నాకు తెలియదు. నా నడుముకు వేలాడుతున్న యీ కత్తిని మీరు తీసుకోండి. మనం ఇద్దరం అన్ని సంగతులూ నిదానంగా మాట్లాడుకోవచ్చు," అన్నాడు.

చంద్రవర్మ మాట ముగించీ ముగించక ముందే, అతడి వెనక నిలబడి వున్న వ్యక్తి, కత్తిని చంద్రవర్మ నుంచి తీసుకుని, "ఇప్పుడు, నేను దిగవచ్చు. ఏదైనా మోసం చేసేందుకు ప్రయత్నించావో, నీకు చావు తప్పదు," అన్నాడు కఠినంగా.

చంద్రవర్మ బతుకు జీవుడా అనుకుని ఒక నిట్టూర్పు విడిచి, వెనక్కు తిరిగి చూశాడు. అతడికి డెబ్బై ఏళ్ళ వయసు గల వృద్ధుడొకడు కనిపించాడు. అతడి తల, గడ్డం బాగా తెల్లబడివున్నాయి.





ముఖం అంతా ముడతలు పడివున్నవి. అతను ఒక చేతిలో పెద్ద ఈటె, రెండవ చేతిలో కత్తి పట్టుకుని నిలబడి వున్నాడు. అతడి కళ్ళు ఎర్రగా జేవురించివున్నవి.

"నేను రాజభటుణ్ణి కాను. రాజ్యం పోగొట్టుకుని అడవుల పాలైన ఒకానొక దేశపు రాజును. మీ కుమారుణ్ణి బంధించి తీసుకుపోయిన రాజెవరు?" అని అడిగాడు చంద్రవర్మ.


"నువ్వు ఏ రాజ్యపు ఎల్లలో వున్నావో కూడా నీకు తెలియదా?" అని అడిగాడు ముసలివాడు అనుమానం కనబరుస్తూ.

చంద్రవర్మ తెలియదన్నట్టు తల అడ్డంగా తిప్పాడు. ముసలివాడు చంద్రవర్మ కేసి ఓ నిమిషకాలం గుచ్చి గుచ్చి పరీక్షిస్తున్నట్టు చూసి, "నీ మాట తీరూ, నీ దుస్తులూ చూస్తే, నువ్వీ ప్రాంతాలకు కొత్తవాడివిలా కనబడుతున్నావు. నిజంగానే నువ్వు రాజ్యం పోగొట్టుకుని అడవుల పాలైనవాడివైతే, నేను నీకు సహాయం చేస్తాను. నువ్వు దానికి ప్రతిగా నాకు సహాయం చేస్తానని వాగ్దానం ఇవ్వగలవా?" అని అడిగాడు.

"నానుంచి మీకు ఎలాంటి సహాయం కావాలి?" అన్నాడు చంద్రవర్మ.

"నా కొడుకును రుద్రపురం రాజైన శివసింహుడు బంధించి తీసుకుపోయాడు. నేను అతడి భటుల బారి పడకుండా తప్పించుకుంటూ, ఈ అరణ్యంలో తిరుగుతున్నాను. రాజుతో విరోధం పెట్టుకుని, ఈ విధంగా మరింతో కాలం బతకగలనన్న ఆశ యిక నాకు లేదు. ఈపాటికే నా కొడుకును రాజు చంపించివుంటే చేయగలిగిందేమీ లేదు. అలా కాక అతను బతికివుంటే, నేను రాజుతో రాజీపడి అతడికి "కంచుకోట" ప్రాంతం వున్న చోటుకు వెళ్ళే మార్గాన్ని తెలిపే పటం యివ్వదలుచుకున్నాను." అన్నాడు ముసలివాడు.

"కంచుకోటా?" అంటూ చంద్రవర్మ ఎక్కడలేని ఆశ్చర్యాన్ని కనబరిచి, "మీరనే



కంచుకోట సంగతి నా చిన్నప్పుడు, పెద్ద వాళ్ళు చెప్పుకుంటూ వుంటగా వినేవాణ్ణి. కంచుకోట పడమటి సముద్రతీరప్రాంతాన ఎక్కడో వున్నదని, దానికి వెళ్ళే మార్గం తెలిసినవాళ్ళెవరూ బతికిలేరని వాళ్ళను కుంటూ వుండేవాళ్ళు. ఆ కోటకు చేరేం దుకు మార్గం సూచించే పటం మీదగ్గిర వున్నదని వినటం ఇప్పుడు నాకెంతో ఆశ్చర్యం కలిగిస్తున్నది!" అన్నాడు చంద్రవర్మ.

"అవును, ఆశ్చర్యమే!" అంటూ ముసలివాడు తల వంచుకుని ఓ క్షణ కాలం ఆలోచిస్తూ వూరుకుని, తరవాత తల ఎత్తి, చంద్రవర్మ ముఖంలోకి సూటిగా చూస్తూ, "ఆ కంచుకోట ఎక్కడ వున్నదో తెలుసుకునేందుకు ప్రయత్నించి, చాలామంది ప్రాణాలు కోల్పోయారు. ఆ సంగతి నీకు తెలుసునుగదా?" అన్నాడు.

"అలా అని, పెద్దవాళ్ళు చెప్పుకుంటూ వుండగా విన్నాను," అన్నాడు చంద్రవర్మ.

చంద్రవర్మ జవాబు వింటూనే ముసలి వాడు నవ్వి, "నీకు కంచుకోటను గురించి సర్వం తెలుసునని నాకు అనుమానం కలుగుతున్నది. నా దగ్గిర ఆ కంచుకోటకు వెళ్ళే మార్గం చిత్రించిన పటం ఒకటి వున్నది. దాన్ని మా పూర్వుల్లో ఒకరు సంపాయించారు. దాని సంగతి రుద్రపురం రాజైన కీర్తిసింహుడి వరకూ పోయింది. అతను తన భటులను పంపగా నేను పారిపోయి బయటపడ్డాను. నా కొడుకు దేవలుడు అతడికి చిక్కిపోయాడు. కంచుకోటలో లభ్యమయే వెలలేని రత్న రాసుల్లో నాకూ కొంత భాగం ఇచ్చేటట్టు యితే, ఆ పటాన్ని నేను రాజుగారికి ఇవ్వగలను. అందుకు నువ్వు మధ్య వర్తిగా వుండాలి. దేవలుణ్ణి విడిపించాలి. అందుకు సహాయపడేట్టయితే, నాకు వచ్చే భాగంలో కొంత నీకిస్తాను. ఆ ధనంతో నువ్వు కావలసిన సైన్యాలను సమకూర్చు కుని, నీ దేశాన్ని తిరిగి జయించుకో వచ్చు." అన్నాడు ముసలివాడు.

మునలివాడు చెప్పినదంతా శ్రద్ధగా విన్న చంద్రవర్మకు అతడు సామాన్యుడు కాడని తెలిసిపోయింది. ఎత్తులు వేయటంలో, వ్యూహాలు పన్నటంలో అతడు అందెవేసిన చేయి అని చంద్రవర్మ గ్రహించాడు.

"మీరు చెప్పిన విషయాలు నాకు అంగీకారమే. కంచుకోటకు వెళ్ళే మార్గాన్ని సూచించే ఆ పటం ఏదో నాకు చూపండి," అన్నాడు చంద్రవర్మ.

మునలివాడు తృప్తిగా చంద్రవర్మ కేసి ఒకసారి చూసి, ఏదో జవాబివ్వబోయేంతలో బయట కలకలం వినబడింది. మునలివాడు ఎగిరి గంతేసి వాకిలి దగ్గరకు పోయి బయటికి తొంగి చూస్తూ, "అదుగో, రాజుగారి భటులు యిటే వస్తున్నారు! నాకూ, నా కొడుక్కూ ఎటువంటి హాని కలగరాదని వాళ్ళు మాట యిస్తే నేను వాళ్ళను కలుసుకుంటాను. 'కంచుకోటలో దొరికే ధనంలో నా కివ్వదలిచిన భాగం సంగతి కూడా నువ్వు వాళ్ళతో మాట్లాడి వాగ్దానం తీసుకో!" అంటూ గుడిసె నుంచి బయటికి పరిగెత్తి, ఆవలి చెట్లలో మాయమయ్యాడు.

క్షణకాలంలో జరిగిపోయిన యీ సంఘటన చంద్రవర్మకు నిర్ఘాంతపాటు కలిగించింది. మునలివాడు చాలా అసాధ్యుడు. తనను సునాయాసంగా ప్రమాదంలో తగుల్కొనేట్టు చేసి, మెరుపులా అడవిలోకి పారిపోయాడు. ఇప్పుడు తనేం చేయాలి?

చంద్రవర్మ తను ఏం చేయాలో నిశ్చయించుకునే లోపలే, అతడున్న గుడిసెను కత్తులూ, కటార్లూ ధరించిన రాజభటులు చుట్టుముట్టారు.

"లోపల వున్నవాళ్ళెవరో బయటికి రండి. పారిపోయేందుకు ప్రయత్నిస్తే— ఊరికే గుచ్చి పైకెత్తుతాం!" అంటూ భటులు కేకపెట్టారు.

చంద్రవర్మ దేనికైనా తెగించినవాడిలా, నిర్భయంగా గుడిసెలోంచి బయటికి వచ్చాడు. —(ఇంకా వుంది)






సత్యుడి సేవకుడు

పట్టువదలని విక్రమార్కుడు చెట్టు వద్దకు తిరిగి వెళ్ళి, చెట్టుపై నుంచి శవాన్ని దించి భుజాన వేసుకుని, ఎప్పటిలాగే మౌనంగా శ్మశానం కేసి నడవసాగాడు. అప్పుడు శవంలోని బేతాళుడు, "రాజా, ఇంత భయంకరమైన కాళ రాత్రిలో, నువ్వు పడుతున్న శ్రమ చూస్తూంటే, నాకు జాలితోపాటు ఆశ్చర్యం కలుగుతున్నది. రాజువైన నిన్ను ఇంత కఠిన పరీక్షకు గురి చేయగల శక్తిమంతుడు ఎవడూ వుండడనుకుంటాను. నా అనుమానం ఏమంటే, నీకు ప్రియపాత్రుడో, గౌరవనీయుడో అయిన ఒక వ్యక్తి చెప్పిన మాటలను, నువ్వు సరిగా అర్థం చేసుకుని వుండవని. అలాంటి పొరపాటు వల్లనే, గొప్ప రాజ సత్కారం గల సత్యుడు అనే ఒక మహాకవి, తన ఆత్మ గౌరవాన్ని కోల్పోవలసి వచ్చింది. అతడి కథ చెబుతాను, శ్రమ

బేతాళ కథలు



తెలియకుండా వినే," అంటూ యిలా చెప్పసాగాడు:

సత్యకుడు విదులగిరి రాజాస్థానంలో ఉండేవాడు. రాజుకు ఆయనంటే ఎంతో అభిమానం. ఒక్క రోజు కూడా సత్యకుడితో సంభాషించనిదే ఆయనకు తోచేది కాదు.

సత్యకుడి ప్రత్యేకత ఏమంటే, ఆయన ఎవరితో మాట్లాడినా, అది కవిత్వం లాగే ఉండేది. ఇంట్లో భార్యాబిడ్డలతో గాని, పనివాళ్ళతోగాని, బయట ఊరి వాళ్ళతోగాని ఆయన కవిత్వధోరణిలోనే మాట్లాడేవాడు. అందువల్ల, నగరంలో ఆయన ధోరణి బాగా ప్రచారమైంది.

ఎవ్వరైనా, ఎవరితోనైనా కవిత్వధోరణిలో మాట్లాడబోతే, "వాతలు పెట్టుకున్నంత మాత్రాన, నక్క పులి కాలేదు. ఆ ధోరణి సత్యకుడికే చెల్లును," అని వారించేవారు.

సత్యకుడి ఇంట కేశవుడనే సేవకుడున్నాడు. వాడు సాహిత్యాభిలాషకల వాడు. సత్యకుడి మాటలు వినడం కోసమే, వాడాయన ఇంట్లో పనికి చేరాడు. అలా కానప్పుడు, వాడి యోగ్యతకు మరెక్కడైనా మంచి జీతంతో పనిదొరికేది.

తీరుబాటు దొరికినప్పుడల్లా కేశవుడు సాహిత్యపఠనం చేసేవాడు. సత్యకుడి నోటినుంచి వెలువడిన ప్రతి మాటనూ, వాడు పదేపదే మననం చేసుకుని, అర్థం చేసుకునేందుకు ప్రయత్నించేవాడు. అర్థం కానప్పుడు సత్యకుడినే అడిగి తెలుసుకునేవాడు. సత్యకుడు కూడా వాడి ఆసక్తికి మెచ్చుకుని, అడిగినవన్నీ తెలియజెబుతూండేవాడు.

క్రమంగా కేశవుడికి కొంత కవిత్వం అబ్బింది. వాడు బైటికి వెళ్ళినప్పుడు కూరగాయలవాళ్ళతోనూ, ఇతర పనివాళ్ళతోనూ కవిత్వం మాట్లాడుతూండేవాడు. ఇతరులు కొందరు వాడి సంభాషణా చాతుర్యాన్ని మెచ్చుకుని, "ఎంత లేదన్నా సత్యకుడి ఇంటి పనివాడుగదా! కవిత్వం అబ్బక ఏం చేస్తుంది?" అనేవాళ్ళు.



ఇలా ఉండగా, ఒక రోజున అనారోగ్య కారణం వల్ల సత్యేంద్రుడు రాజదర్శనానికి వెళ్ళలేదు. రాజు తనకోసం ఎదురు చూస్తూంటాడని తెలిసి ఆయన, కేశవుడితో, "ఒరే, రాజుగారి దగ్గరకుపోయి, నేను చకోరానికి అమావాస్య అని చెప్పు," అన్నాడు.

చకోరపక్షి చంద్రుడి కోసం ఎదురు చూస్తుందనీ, వెన్నెలను మేస్తుందనీ కవులు చెబుతారు గదా! ఇక్కడ సత్యేంద్రుడు చంద్రుడు; రాజు చకోరం. అమావాస్య నాడు చంద్రుడు కనబడడు. సత్యేంద్రుడు తాను రాలేకపోవడం లేదని, రాజుకు కవితా ధోరణిలో చెప్పదలిచాడు. కేశవుడికి యిది వెంటనే అర్థమైంది.

వాడు రాజు వద్దకు వెళ్ళి, "ఓ, చకోరమా! నేను నీకు అమావాస్య అని చంద్రుడు విన్నవించమన్నాడు," అని చెప్పాడు.

కేశవుడు, సత్యేంద్రుడి వద్ద నుంచి వచ్చాడని రాజుకు అర్థమైంది. ఆయన వెంటనే, "అందుకు నాకెంతో సంతోషంగా వున్నదని, చంద్రుడితో చెప్పు," అన్నాడు.

కేశవుడు మామూలుగా తల ఊపడం గమనించి రాజు, "ఒరే, నాకెందుకు సంతోషంగా వున్నదీ, నీకు తెలుసా?" అని అడిగాడు.

"తెలియకేం! తమరు స్వార్థపరులు," అన్నాడు వాడు తడుముకోకుండా.

ఆ జవాబు విని రాజు ముఖం ఎర్రనైంది. ఆయన కేశవుడితో, "సత్యేంద్రుడి వద్ద పని చేస్తున్న నీకు, నా మాటలు అర్థమవుతవనుకున్నాను. ఇలా స్వార్థ పదాన్ని తప్పుగా అర్థం చేసుకుంటావనుకో లేదు. నాలోని స్వార్థమేమిటో సరిగా చెప్పకపోతే, నిన్ను కారాగారంలో వేయిస్తాను," అన్నాడు.

కేశవుడు వినయంగా, "ప్రభువులు అమావాస్య గురించి ఆలోచించక, ఇక రానున్నది శుక్లపక్షంగదా, చంద్రుడి వెన్నెల రోజు రోజుకూ వృద్ధి పొందుతుం



పని సంతోషిస్తున్నారు. అందుకే, నేను తమరు ద్వేషిస్తున్నాను.'' అన్నారు.

అది విని రాజా సంతోషంగా, ''నువ్వు నిజంగా పత్క్రుడికి తగిన వాడివి. నీ మాటలు నాకెంతో సంతోషాన్ని కలిగించాయి. కాని, తొలిసారి నా దగ్గిరకు వచ్చిన వాడివి, ఇంత ధైర్యాన్నెలా ప్రదర్శించ గలిగావు?'' అని అడిగారు.

''నాకు వీరైనవ్వారు, వారి సైపేయి కదా! ఇంక భయమెందుకు?'' అన్నారు కేశవుడు.

వాడి మాటలు రాజుకు అర్థం కాలేదు. ''నాకు నీవు కావలసినదేమిటి? వివరంగా చెప్పు.'' అన్నారాయన.

''దాక్కడానికి రాజా తమరు. కాని, ఇచ్చారు. నా యజమాని రాత్రివాడు. అందువల్ల, నాదేకదా సైపేయి,'' అన్నారు కేశవుడు.

రాజా అన్న పదానికి చంద్రుడు అన్న అర్థం కూడా వున్నదని, వాడికి తెలుసు. పత్క్రుడు తాను చంద్రుణ్ణని కలలు కేదాడు.

రాజా, కేశవుణ్ణి ఎంతగానో మెచ్చుకుని, వాడికి మంచి బహుమానం ఇచ్చి, ''అమావాస్య రోజుల్లో దీపం కావాలి. మళ్ళీ వస్తూండు,'' అని చెప్పారు.

కేశవుడు తిరిగి వెళ్ళి, పత్క్రుడికి జరిగింది చెప్పారు. పత్క్రుడికి చెప్ప లేనంత కోపం వచ్చి, ''నా దగ్గిర పని చేస్తునే చంద్రుడివై పోవాలనుకుంటు న్నావా? ఇక మీదట నీ సేవలు నాకక్క ర్లేదు. తక్షణం వెళ్ళిపో!'' అన్నారు.

పత్క్రుడికి అంత కోపం రావడానికి తగు కారణం వున్నది. రాజా ఇంతవరకూ అతణ్ణి తప్ప ఎవర్నీ మెచ్చుకోలేదు. కేశవుడికి రాజా నుంచి వచ్చిన ప్రశంసలు ఆయనలో అసూయను రేకెత్తించాయి.

కేశవుడు, పత్క్రుడి కాళ్ళపై వ్రాలి, ''తమరు ఆజ్ఞాపిస్తే, ఇకమీదట బయట ఎవరివద్దా సేవచెయ్యను. నన్నిక్కడే వుండనివ్వండి.'' అన్నారు.

కొంతసేపటికి వైద్యుడు శాంతపడి, "నా ఆజ్ఞలేనిదే ఇయుటువారి ముందు ఏనాడూ నోరు మెదపకు. అందుకు భిన్నంగా పోయిన కీడావు. నీకు శిక్ష." అన్నాడు.

మర్నాటికల్లా వైద్యుడికి ఆరోగ్యం కుదుటపడలేదు. ఆయన అట్టే తెలిసి తెలుక్కొని మరొక సేవకుడి ద్వారా రాజుకు కబురు పంపాడు. రాజు, వాళ్ళ కేశవుణ్ణి గురించి అడిగాడు. ఈ సంగతి తిరిగి వచ్చిన సేవకుడి ద్వారా విని, వైద్యుడి ఆయాసం మరింత అయింది.



అలా నాలుగు రోజులు గడిచాక, వైద్యుడికి ఆరోగ్యం కలిగి, రాజువద్దకు వెళ్ళాడు. రాజు ఆయన ఆరోగ్యం గురించి మాట మాత్రంగానైనా అడక్క, కేశవు కేమైనాడని ప్రశ్నించాడు.

అందుకు వైద్యుడు, "మంచి గంధపుచెక్క ఎదుట వుండగా, ఆ గంధం పూసుకున్న మనిషేమైనాడని ఆలోచిస్తున్నారు. తమకిది తగదు!" అన్నాడు హెచ్చరిస్తున్నట్టు.

అక్కడ వైద్యుడు చెప్పదలచిన దేమంటే—తాను మంచి గంధపు చెక్క వని, కేశవుడు కేవలం దాని గాలి సోకిన వాడని!

రాజు, వైద్యుడి జవాబుకు ఆశ్చర్యపోయి, "మనిషి పూసుకున్న గంధం, గంధపుచెక్కకు పేరు తెస్తుంది. తమరు ఆరోగ్యంతో నన్ను చూడవచ్చారు," అన్నాడు.

వైద్యుడు మరేం మాట్లాడకుండా, రాజు దగ్గర సెలవు తీసుకుని ఇంటికి పోయి, కేశవుణ్ణి పిలిచి, "ఇంతకాలం నీలోని ప్రతిభను గుర్తించలేకపోయాను. ఈనాటి నుంచీ, నిన్ను నా అంతవాణ్ణి చేయడానికి ప్రయత్నిస్తాను. గడిచిన నాలుగు రోజుల్లో, నీకు దుఃఖం కలిగిస్తే, నన్ను క్షమించు!" అన్నాడు.

బేతాళుడు ఈ కథ చెప్పి, "రాజా, వైద్యుడంతటి మహావ్యక్తి, తన సేవకుణ్ణి క్షమించమని కోరడం, ఎంత అవమాన

కరమైన సంగతి వేరుగా చెప్పనవసరం లేదుగదా! కాని, ఒకటి మాత్రం నిజం. కేశవుడికి రాజా మంచి ప్రశంసలు రావటం, వత్స్యుడికి అతనిపై అసూయ కలిగించింది. ఈ విషయం అయినకూ, కేశవుడికీ తప్ప మూడోవాడికి తెలిసే అవకాశం లేదు. ఎంత దొంగా, దుష్టుడూ కూడా, తాను అలాంటివాళ్ళయినందుకు సిగ్గు పడడు. కాని, ఇతరులు ఆ సంగతి గ్రహించినప్పుడే సిగ్గూ, భయాలతో కుంగి పోతాడు. అటువంటిది, మహాకవి అయిన వత్స్యుడు తన అసూయాపరులు గ్రహించక ఉండానే, కళావేళ పని తన పెదకుల్లి క్షమాపణ కోరటం హాస్యాస్పదంగా లేదా? రాజా వత్స్యుడితో అన్న మాటలు తరచి చూస్తే, అయినకు వత్స్యుడు అసూయా పరుడన్న భావం కలగలేదని తెలుస్తూనే వున్నది. అలాంటప్పుడు, ఏ కారణం వల్ల వత్స్యుడు తన పెదకుల్లి క్షమాపణ కోరవలసి వచ్చింది? ఈ సందేహానికి సమాధానం తెలిసి కూడా చెప్పక పోయావో, నీ తల పగిలిపోతుంది," అన్నాడు.

దానికి విక్రమార్కుడు, "వత్స్యుడి అసూయ గురించి మూడోవాడికి తెలిసే అవకాశం లేదనుకోవటం పొరపాటు. అతని అనారోగ్యం గురించి చెప్పేందుకు రెండవసారి కేశవుడు గాక, మరొక వైద్యుడు వచ్చినప్పుడే, రాజు ఆ సంగతి గ్రహించాడు. ఆ కారణం వల్లనే అయిన, వత్స్యుడు—మంచి గంధపుచెక్కలా, దాని గంధం పూసుకున్న మనిషి సామ్యం తెచ్చినప్పుడు, అతడు ఆరోగ్యం చిక్కిన తరవాత తన దర్బారుకి వచ్చాడని తెలిసి—తమరు అనారోగ్యంతో వున్న మాటవచ్చాడు—అన్నాడు. ఆ మాయా పరుడు అనారోగ్యవంతుడే గదా! అది గ్రహించటంవల్లనే, వత్స్యుడు పెదకుల్లి క్షమించమని కోరాడు," అన్నాడు.

రాజుకు ఈ విధంగా మౌనభంగం కలగగానే, బేతాళుడు శవంతో సహా మాయమై, తిరిగి చెట్టెక్కాడు. —(కల్పితం)





శాపవిమోచనం

చంద్రవదనుడు అనే గంధర్వుడు భూలోకా నికి వచ్చి, ఒక అరణ్యంలో తిరుగుతూ, పొరపాటున ఒక ముని కమండలాన్ని తన్నడం జరిగింది. దానితో మునికి తపో భంగం కలిగి, ఆయన పట్టరాని కోపంతో చంద్రవదనుడి కేసి చూసి, "ఓరీ, గర్వాంధ గంధర్వుడా! నాకు తపోభంగం కలిగించిన నువ్వు, బ్రహ్మరాక్షసుడివై, ఇకముందు నీ బతుకంతా నైమిశారణ్య ప్రాంతాల్లో గడుపు." అని శపించాడు.

చంద్రవదనుడు శాపానికి నిలువెల్లా వణికిపోతూ, తన తప్పు క్షమించమని ముని కాళ్ళ మీద పడ్డాడు. దానితో ముని శాంతించి, "నువ్వు తిరిగే అరణ్య ప్రాంతాల్లో, దారిపోయే మనుషులను చూడగానే భయంకరంగా కేక పెట్టు. ఆ కేకకు వాళ్ళు గుండె ఆగి మరణిస్తారు. వాళ్ళను భక్షించు. నీ కేకకు ప్రాణం విడవని మానవుడు వచ్చినప్పుడు, నీకు శాపవిమోచనం కలుగుతుంది." అన్నాడు.

ఆ తర్వాత కొద్ది సేపట్లోనే చంద్రవదనుడికి బ్రహ్మరాక్షసుడి రూపం వచ్చేసింది. వాడు నైమిశారణ్యం చేరి, అక్కడ దారి పక్కనే వున్న ఒక ఊడలమర్రి పైన నివాసం ఏర్పరచుకున్నాడు.

ఒకనాటి సాయంకాలం వేళ వాడికి ఆకలి దహిస్తుండగా, అటుగా ఒక మనిషి వచ్చాడు. వెంటనే వాడు గొంతెత్తి భయంకరంగా ఒక కేక పెట్టాడు. ఆ కేక వింటూనే దారిపోయే మనిషి గుండె ఆగి నేలకొరిగి అక్కడే మరణించాడు. బ్రహ్మరాక్షసుడు సంతోషంగా తన ఆకలి తీర్చుకున్నాడు.

ఇది జరిగాక, ఆ ప్రాంతాన బ్రహ్మ రాక్షసుడున్నాడని గ్రహించి ప్రజలు అటు రావడం మానుకున్నారు.

వాడు ఒక రాత్రి వేళ తానుంటున్న చెట్టును వదిలి మరొక అరణ్యప్రాంతాన్ని చేరి, ఒక మర్రిచెట్టును ఆశ్రయించాడు.

అయితే, యిక్కడా వాడికి ఎంతో కాలం నరమాంసం లభించలేదు. వాడున్న ప్రాంతానికి పోయిన మనుషులు తిరిగి రాకపోవడంతో, అక్కడ ఎవరో రాక్షసుడు చేరాడని జనం గ్రహించారు. దానితో రాక్షసుణ్ణి మళ్ళీ ఆకలి దహించసాగింది.

తిరిగి మరొక అరణ్యప్రాంతానికి పోవాలని వాడు ఆలోచిస్తూండగా, ఒకనాటి మిట్టమధ్యాహ్నం వేళ, అటుగా ఒక మనిషి రావటం కంటబడింది.

బ్రహ్మరాక్షసుడు బ్రహ్మానందంతో ప్రళయ భయంకరంగా ఒక కేక పెట్టాడు. అయినా, వచ్చిన మనిషి తల వంచుకుని అలా నడిచి పోసాగాడు.

ముని చెప్పిన విధంగా వెంటనే గంధర్వుడికి శాపవిమోచనం కలిగి, ఎప్పటి రూపం వచ్చింది. వాడు ఆ దారే పోయే మనిషికి తన కృతజ్ఞత తెలిపేందుకు, అతణ్ణి కలుసుకుని, జరిగింది చెప్పి, తన నుండి ఏదైనా సహాయం కోరుకోమన్నాడు.

ఆ మనిషి చంద్రముఖుడి కేసి ఆశ్చర్యంగా చూస్తూ, "నాకు బ్రహ్మ చెముడు! అంత దగ్గరగొచ్చి మాట్లాడారు కనక, మీరు చెప్పింది,, నాకు వినబడింది!" అన్నాడు.

ఆ జవాబుతో చంద్రముఖుడికి, ఆ మనిషి తన భయంకరమైన కేకను ఎందుకు వినలేదో అర్థమైంది. తన శాప విమోచనానికి కారణం, వాడి బ్రహ్మ చెముడని గ్రహించి గంధర్వుడు నవ్వుకుని, వాడికి మంచి వినికిడి శక్తిని ప్రసాదించి, తన కథ అంతా చెప్పాడు.

బ్రహ్మచెముడు నుంచి విముక్తుడైన మనిషి చంద్రముఖుడి కాళ్ళకు మొక్కి, "అయ్యా, మీ దర్శనం. నా కష్టం అదృష్టంగా పరిణమించింది!" అన్నాడు.

చంద్రముఖుడు అభినందిస్తూ తల ఊపి, తన లోకానికి వెళ్ళిపోయాడు.






మన దేవాలయాలు

మీనాక్షి ఆలయం

[illegible]

[illegible]






[illegible]















[illegible]

[illegible]





[illegible]



మంచిపేరు

అక్కవరం గ్రామంలో అనంతమ్మ, అనంతయ్య అనే దంపతులుండేవారు. అనంతయ్యకు గ్రామంలో మంచివాడన్న పేరుండేది. కాని, అనంతమ్మను అందరూ ఏహ్యభావంతో చూసేవారు. అందుకు కారణం, ఆమెలో గల మూర్ఖత్వం, నోటిదురుసుతనం.

పెళ్ళీడుకొచ్చిన అనంతమ్మ పెద్ద కూతురుకు ఎక్కడా తగిన సంబంధం దొరకలేదు. కట్నకానుక లివ్వగలిగిన భాగ్యవంతులైనా, తన కూతురును చేసుకునేందుకు ఎవరూ ముందుకు రాక పోవటం, ఆమెకు బాధ కలిగించింది. ఒక్క కూతురు పెళ్ళికే ఇంత శ్రమ పడుతుంటే, యింకా ఎదిగివస్తున్న మిగతా పిల్లల మాటేమిటి?


తన భర్త అనంతయ్యకు గ్రామంలో మంచిపేరూ, గౌరవం వున్నదని అనంతమ్మకు తెలుసు. తనంటేనే గ్రామస్థులకు అసూయా, చులకనభావమూ. తను కూడా భర్త లాగే మంచిపేరు తెచ్చుకుంటే, సమస్యగా మారిన కూతురి పెళ్ళి సమస్య పరిష్కారమైపోతుందని, ఆమె అనుకున్నది.

ఈ ఆలోచనతో ఒకనాడు అనంతమ్మ భర్తను, "మీకు గ్రామంలో మంచి పేరున్నది. నాకూ అలాంటి మంచి పేరు తెచ్చుకోవాలన్న బుద్ధిపుట్టింది. అందుకు ఏం చేస్తే బావుంటుందని, నీ సలహా?" అని అడిగింది.

భార్య మాటలు విన్న అనంతయ్యకు, చెవిలో అమృతం పోసినట్టయింది. ఎందుకంటే, ఎంతో కాలంగా ఆమె నోటి దురుసువల్ల, బయటివాళ్ళ కంటె ఎక్కువ వేగుతున్నది అతనే.

అనంతయ్య సంతోషంగా, "ఏ దేవుడో, నీ మనసుకు యిన్నాళ్ళ తర్వాత మంచి

గన్వల విశ్వలాదేవి



బుద్ధి పుట్టిందామె. ఒకటి గుర్తుంచుకో— అందరితోనూ సఖ్యంగా వుంటూ చేతనయిన సాయం చేస్తూవుంటే, మంచిపేరు దానంతట అదే వస్తుంది," అన్నాడు.


అనంతమ్మకు, భర్త తెలివి తేటల్లో మంచి నమ్మకం వున్నది. ఆయన ఎంతో లోకానుభవం కలవాడని ఆమె ఎరుగు. ఆ కారణం వల్ల, ఆ రోజు నుంచీ ఆమె ఇరుగు పొరుగువాళ్ళతోనూ, పనివాళ్ళతోనూ, పిల్లలతోనూ సౌమ్యంగా వుంటూ ఉపకార బుద్ధితో మెలగసాగింది.

అలా కొన్నాళ్ళు జరిగాక, ఆమెకు తన కేపాటి మంచిపేరు వచ్చిందో తెలుసుకో వాలన్న కుతూహలం కలిగింది. ఆమె మొదట ఇరుగుపొరుగు ఇల్లాళ్ళు తనను గురించి ఏమనుకుంటున్నారో తెలుసుకో వాలనుకున్నది. ఈ మధ్య కొన్నాళ్ళుగా, ఆమె ఇరుగు పొరుగులకు ఎన్నోరకాలుగా సాయపడ్డది.

అనంతమ్మ ఇంటిపక్కనే కామాక్షమ్మ అనే ఆవిడ ఉన్నది. రోజూ మధ్యాహ్నం వేళ వాడకట్టులోని ఆడవాళ్ళందరూ ఆమె ఇంటి వాకిలిలో చేరి కూర్చుని పిచ్చాపాటీ మాట్లాడుకోవడం జరుగుతూ ఉంటుంది. ఆ రోజు వాళ్ళ మాటల్లో తన పేరు దొర్లుతూండటంతో, అనంతమ్మ ప్రహరీ గోడ వెనక చేరి, వినసాగింది.

"అనంతమ్మలో వచ్చిన మార్పు చూస్తూంటే, చాలా విడ్డూరం కలుగుతున్నది. ఇదివరకు విరిగిన వేలుకు సున్నం పెట్టేదికాదు, అటువంటిది! ఈ మధ్య ఏం జరిగిందనుకున్నారు? చేతి మీద పొరబాటున గంజి వంపేసుకుని, ఒక వారం నేను బాధపడుతూంటే వచ్చి, చేతికి మందు రాయటమేకాకుండా, మిగిలిన వంటంతా చేసిపెట్టి వెళ్ళింది," అన్నదొక ఇల్లాలు.

ఆ వెంటనే మరొకావిడ అందుకుని, "అంతే కాదమ్మా! నిన్న మా పిల్లలు ఆడుకుంటూ వాళ్ళ ఇంటిముందు అల్లరి చేస్తున్నా కిక్కురుమనలేదు. లోగడ



పిల్లలు గొడవచేస్తే, కర్ర చేత్తో పట్టుకుని గయ్యిమంటూ అరిచి, ఎంత యాగీచేసేది ఆవిడ? నిజంగా యిది ప్రపంచంలో జరగరాని వింత సుమా!" అన్నది మరో ఆవిడ.

ఇలా కొంతసేపు సంభాషణ జరిగాక, అక్కడ వున్నవాళ్ళందరికన్న వయసులో పెద్దదయిన ఒక ముసలావిడ, గొంతు తగ్గించి, "చూడగా, అనంతమ్మ ఏదో పెద్ద ఎత్తు వేసినట్టున్నది. మన జాగ్రత్తలో మనం వుందాం. ఆవిడ కూతురు పెళ్ళి ఎటూ తేలనివాళ్ళల్లో వుంటదంటేచాలు, పొలాల మీద రాబడి కూడా తగ్గినట్టు అందరూ చెప్పుకుంటున్నారు," అన్నది.

అంతా వింటున్న అనంతమ్మకు తల గిర్రున తిరిగినట్టయింది. మంచి పేరు సంపాదించుకోవాలని, తను ఇంతకాలం యిరుగుపొరుగుకు చేసిన సేవ అంతా వృధా అయిపోయినందుకు, ఆమె చాలా బాధపడింది.

పొరుగువాళ్ళు తనను గురించి ఏమను కుంటున్నారో విన్నాక, అప్పుడు ఇంటి పనివాళ్ళు, సొంత పిల్లలూ ఏమను కుంటున్నారో తెలుసుకోవాలనుకున్నది, అనంతమ్మ.

అనుకోకుండా అదే రోజు ఇంటి పెరట్లో పనిమనిషి గంగి, దాని భర్త రంగడూ అంటున్న మాటలు అనంతమ్మ చెవిన పడి, ఆమెకు మతిపోయినంతపనయింది.

అంతకు ముందు రోజు గంగి నికేవం లాంటి గాజుపాత్ర ఒకటి జారవిడిచి పగలగొట్టింది. మరొకప్పుడైతే, అనంతమ్మ ఇంటికప్పు ఎగిరిపోయేలా దాని మీద కేకలు పెట్టేది. కాని, ఆమె ఎంతో నిగ్రహంతో పని మనిషిని ఏమీ అనకుండా వూరుకున్నది.

గంగి యీ సంగతి రంగడితో చెప్పి, "అమ్మగారు, యింతగా ఎందుకు మారి పోయింది?" అని అడిగింది.

రంగడు కొంచెంసేపు ఆలోచిస్తూ వూరుకుని, "ఉరిమేముందు మేఘాలు

మాత ముద్దుబిగా వుంటుంది. ఈ వారం రోజుల్లో నేనూ రెండు, మూడు తప్పులు చేసినా, అమ్మగారు ఏమీ అనలేదు. ఆమె ఏ క్షణంలో మన మీద విరుచుకు పడుతుందో చెప్పలేం. మనం పనికి మరి దైనా అల్లా చూసుకోవడం మేలు!" అన్నారు.

ఇక అనంతమ్మకు తన పిల్లల ప్రవర్తన వింతగానే కనబడసాగింది. అయినదానికీ, కానిదానికీ వాళ్ళ మీద కస్సుబుస్సులాడటం మాని, తను గంభీరంగా వుండడం ప్రారంభించింది. దానితో వాళ్ళు ఏదో కీడు రానున్నదని శంకించి, ఆమెకు దూర దూరంగా వుండసాగారు.


ఇలా ఎందుకు జరిగిందో ఎంత ఆలోచించినా అనంతమ్మకు అర్థం కాక, సంగతంతా వివరంగా భర్త అనంతయ్యకు చెప్పుకున్నది.


అంతా విన్న అనంతయ్య, ఆమెతో, "నీ ప్రవర్తన కారణంగా, మంచి పేరన్నది నిన్నే వెతుక్కుంటూ వస్తుంది; దాన్ని వెతుకుతూ మనం పోనవసరం లేదు. అయినా, చేసిన ప్రతి పనికీ, వెంటనే ఫలితాలు కోసం ఎదురుచూస్తే, ఆశాభంగం తప్పదు. అన్నిటికన్న ముఖ్యమైన సంగతి మంచి—మంచితనమన్నది ఎప్పుడూ ప్రతిఫలాన్ని ఆశించదు!" అన్నాడు.

అనంతమ్మ తన అమాయకత్వానికి చాలా సిగ్గుపడింది. ఆనాటి నుంచి ఆమె ఇతరులు తనను గురించి ఏమను కుంటున్నారన్న సంగతి పట్టించుకోవడం మాని, తనకు సాధ్యమైనంతలో ఇతరులకు సాయపడుతూ, మంచిగా ప్రవర్తించటం అలవరుచుకున్నది.

అందువల్ల, కొద్దికాలంలోనే ఇతరులకు, అనంతమ్మపై కలిగిన అనుమానాలు పోవటమేగాక, గ్రామస్థులందరూ ఆమెను, అనంతయ్యను అంతటి మంచి మనిషి అని పొగడసాగారు.

ఆ కారణంగా, త్వరలోనే మంచి సంబంధం దొరికి, ఆమె కూతురి పెళ్ళి సమస్య పరిష్కారమైపోయింది.





నారదుడు జలంధరుడి వద్దకు వెళ్ళి, "జలంధరా, శివ విష్ణువులు మానస సరస్సులో దాక్కుని ఉన్నారు," అని చెప్పాడు.

జలంధరుడు వెంటనే మానససరస్సు చేరి, నీటిలో మునిగి శివ విష్ణువుల కోసం వెతక నారంభించాడు. ఈ సంగతి పసి గట్టి శివుడూ, విష్ణువూ ఒడ్డుకు వచ్చి, జలంధరుడు ఎప్పుడు పైకి వస్తాడా అని చూడసాగారు. శివుడి చేతిలో చక్రమూ, విష్ణువు చేతిలో త్రిశూలమూ ఉన్నాయి.


మానస సరస్సు అంతా కలయ వెతికి శివ విష్ణువులను కానక, జలంధరుడు ఒడ్డుకు వచ్చాడు. అప్పటికదే వారిద్దరూ కనబడ్డారు. జలంధరుడు వారు కనబడ గానే సంతోషించి, వారితో యుద్ధానికి కలియబడ్డాడు. వారిద్దరూ జలంధరుణ్ణి రెండు ఖండాలు చేసి చంపేశారు.

కశ్యప ప్రజాపతి కన్న కొడుకులలో విప్రచిత్తి అనే దానవుడు ఒకడు ఉండే వాడు. ఆ విప్రచిత్తికి దంభుడు అనే కొడుకు ఉండేవాడు. దంభుడు విష్ణు భక్తుడు. దంభుడికి చాలా కాలం సంతానం లేకపోయింది. అందుచేత అతను ఒకరి ఆశ్రమానికి వెళ్ళి, విష్ణువును గురించి దీర్ఘ కాలం తపస్సు చేశాడు.

చివరకు విష్ణువు ప్రత్యక్షమై, దంభుణ్ణి వరం కోరమన్నాడు.

"మహావిష్ణూ, బల పరాక్రమా లలో నీతో సమానుడైనవాడూ, మూడు లోకా

11. శంఖచూడుని ప్రాదుర్భావం



వింధ్యపర్వతానికి వెళ్ళి, అక్కడ బ్రహ్మను గురించి అతి దీర్ఘమైన తపస్సు చేశాడు. నిరాహారుడై, ఒంటి కాలిపై నిలబడి శంఖచూడుడు చేస్తున్న తపస్సుకు బ్రహ్మ సంతోషించి అతని ఎదట ప్రత్యక్షమై, "నాయనా, వరం కోరుకో." అన్నాడు.

"దేవా, నేను దేవ, దానవ, నాగ, మానవ గణాలను జయించే బల పరాక్రమాలను పొందాలి; మూడు లోకాలనూ జయించి పరిపాలించాలి; సకల భోగాలూ అనుభవించాలి. ఇదే నా కోరిక," అన్నాడు శంఖచూడుడు.

బ్రహ్మదేవుడు అతను కోరినట్టు వరం ఇస్తూ, "నాయనా, నువ్వు బదరికాశ్రమానికి వెళ్ళు. అక్కడ తులసి అనే కన్య తపస్సు చేసుకుంటూ కనిపిస్తుంది. నువ్వు ఆమెను పెళ్ళాడి సుఖంగా ఉండు," అని చెప్పి అదృశ్యుడయాడు.


బ్రహ్మవల్ల వరాలు పొందిన శంఖచూడుడు బ్రహ్మ ఆదేశాన్ని అనుసరించి బదరికాశ్రమానికి వచ్చి, తులసి అనే కన్య తపస్సు చేసుకుంటూ ఉండగా చూశాడు. ఆమె దివ్యసౌందర్యం చూడగానే శంఖచూడుడికి మోహం కలిగింది. అతను ఆమెను "సుందరీ, నువ్వు ఎక్కడి దానివి? ఈ వనంలో ఒంటరిగా ఎందుకు ఉంటున్నావు?" అని అడిగాడు.

లనూ జయించగలవాడూ, నిరుపమ శక్తిగలవాడూ అయిన కొడుకును ప్రసాదించు," అని దంభుడు విష్ణువును కోరాడు.

విష్ణువు దంభుడు కోరిన వరం ఇచ్చాడు. దంభుడు ఇంటికి తిరిగివెళ్ళి ఈ శుభవార్త తన భార్యకు చెప్పాడు. తరవాత కొంతకాలానికి దంభుడి భార్య గర్భవతి అయి, మంచి ముహూర్తాన కొడుకును కన్నది. ఆ పిల్లవాడికి శంఖచూడుడు అని పేరు పెట్టుకుని తల్లిదండ్రులు అమిత గారాబంగా పెంచారు.

శంఖచూడుడు కాలక్రమాన శుక్రాచార్యుల వద్ద సకల విద్యలూ నేర్చుకుని, పెద్దవాడయాక తల్లిదండ్రుల అనుమతితో





తులసి కూడా శంఖచూడుణ్ణి చూసి, అతని అందానికి మురిసిపోయి, "నేను ధర్మధ్వజు డనే రాజు కూతుర్ని. నా పేరు తులసి. నాకు మహావిష్ణువు భర్త కావాలని, మహాపతివ్రతగా నాకు శాశ్వత కీర్తి రావాలని కోరి తపస్సు చేస్తున్నాను. నువ్వు ఎవరు? ఇక్కడికి ఎందుకు వచ్చావు?" అని అడిగింది.

"నేను దంభుడు అనే దానవరాజు కొడుకును. నా పేరు శంఖచూడుడు. నేను బ్రహ్మను గురించి తపస్సు చేసి త్రిలోకాధిపత్యం వహించేటట్టు వరం పొందాను. ఈ వనంలో తపస్సు చేసుకుంటూ ఉన్న నిన్ను పెళ్ళాడమని బ్రహ్మ నన్ను ఆదేశించాడు. అందుచేత మనం భార్యాభర్తలమై సుఖంగా ఉండవచ్చు." అని శంఖచూడుడు ఆమెతో అన్నాడు.

వాళ్ళు అప్పుడే గాంధర్వ వివాహం చేసుకుని, కొండలలోనూ, కోనలలోనూ, నదుల వెంబడి, వనాలలోనూ కొంతకాలం విహారాలు చేసి, తరవాత శంఖచూడుడి ఇంటికి వెళ్ళి, జరిగిన సంగతులన్నీ దంభుడికీ, ఆయన భార్యకూ, శుక్రాచార్యుడికీ చెప్పారు. వారంతా సంతోషించారు.


తరవాత దంభుడు శుక్రాచార్యుడి అనుమతితో, శంఖచూడుడికి రాజ్యాభిషేకం చేశాడు.

శంఖచూడుడు తండ్రి నుంచి పొందిన రాజ్యాన్ని, శుక్రాచార్యుడి సలహాల ననుసరించి చక్కగా పాలిస్తూ దానవశ్రేష్ఠుడన్న కీర్తి సంపాదించుకున్నాడు. అలా అతను పరిపాలన చేస్తూ ఉండగా ఒక నాడు కొందరు దానవ ప్రముఖులూ, శుక్రాచార్యుడూ అతనితో, "రాజా, బ్రహ్మ నీకు అపూర్వమైన వరాలు ఇచ్చి ఉన్నాడు. పూర్వులకు దేవేంద్రుడు మొదలుగాగల దేవతలు అనేక ద్రోహాలు చేశారు. వాటికి ప్రతీకారం చేసే బాధ్యత నీపైన ఉన్నది. ముందు నువ్వు నీ సేనలతో వెళ్ళి స్వర్గాన్ని ముట్టడించి, దేవతలను తరిమివేసి,

స్వర్గాన్ని వశపరుచుకో," అని హితం చెప్పారు.

శంఖచూడుడు వాళ్ళు చెప్పినట్టే చేయ నిశ్చయించి, శుక్రాచార్యుణ్ణి మంచి ముహూర్తం చూడమని చెప్పి, ఆ ముహూర్తానికి తన సేనలతో వెళ్ళి, స్వర్గాన్ని ముట్టడించాడు.

శంఖచూడుడు స్వర్గం మీదికి దండెత్తి వస్తున్న వార్త చారులవల్ల ముందే విని, దేవేంద్రుడు కుమారస్వామిని, దేవగణాల వాళ్ళనూ పిలిపించి, తాను కూడా యుద్ధానికి సిద్ధమయాడు.



దేవగణాలకూ, దానవగణాలకూ పెక్కు రోజులపాటు అహోరాత్రాలు దారుణమైన యుద్ధం జరిగింది. యుద్ధంలో వెనక్కు తగ్గటం అన్నది దేవతలలో కనిపించింది గాని, దానవులలో జాడైనా లేదు. దానవులు స్థిరంగా నిలబడి పోరాడుతూ ఉంటే దేవతలు యుద్ధభూమి నుంచి పారిపోసాగారు.

అది చూసి ఇంద్రుడు, తనకు విజయం సాధ్యం కాదని గ్రహించి, శంఖచూడుడికి బ్రహ్మ ఇచ్చిన వరాలు అంతటినీ జ్ఞాపకం తెచ్చుకుని, దేవసేనలను యుద్ధ భూమి నుంచి మరల్చి, తాను శంఖచూడుడి వద్దకు వెళ్ళి, "శంఖచూడా, నువ్వు కశ్యపమహర్షి సంతతివాడివి. నీ శౌర్య బల పరాక్రమాలకు ఎంతో సంతోషించాము. నువే త్రిలోకాలను పాలించు. మేమంతా నీకు సహాయం చేస్తాం," అన్నారు.

శంఖచూడుడు అందుకు అంగీకరించి, "దేవేంద్రా, నువే నా ప్రతినిధిగా ఉండి, నా ఆజ్ఞకు లోబడి పరిపాలన సాగించు," అన్నాడు. తరవాత అతను తాను త్రిలోకాలకు అధిపతినని ప్రకటన చేసి, తన రాజధాని అయిన శోణితపురానికి వెళ్ళి, అక్కడినుంచే లోకాలన్నిటినీ పాలించసాగాడు. దేవేంద్రుడు మొదలైనవారు రోజూ అతన్ని సేవిస్తూ, అతని ఆజ్ఞలు నిర్వర్తిస్తున్నారు.

అయితే యజ్ఞయాగాదులు చేసేవాళ్ళు హవిర్భాగాలను అంతా దేవేంద్రుడు మొదలుగా గలవారికే ఇస్తున్నారు. ఆ హవిర్భాగాలు దానవులకు ఇచ్చేదాకా ఋషులనూ, బ్రాహ్మణులనూ బాధించమని శంఖచూడుడు తన దానవ మూకలను హెచ్చరించాడు. వాళ్ళు వెళ్ళి యజ్ఞయాగాదులను ధ్వంసం చెయ్యసాగారు.

ఋషులందరూ విష్ణువు వద్దకు వెళ్ళి, "శంఖచూడుడు పెట్టే బాధలు పడలేకుండా ఉన్నాం. వాణ్ణి ఎలాగైనా చంపి మమ్మల్ని కాపాడు," అని మొరపెట్టుకున్నారు.

"శంఖచూడుడు నా అంశన పుట్టినవాడు. అతని భార్య తులసి లక్ష్మి అంశన పుట్టినది. అందుచేత నేను శంఖచూడుణ్ణి చంపను. మీరు శివుణ్ణి ఆశ్రయించండి," అన్నాడు విష్ణువు.

అప్పుడు ఋషులందరూ కైలాసానికి వెళ్ళి, తమను శంఖచూడుడు పెట్టే బాధల నుంచి కాపాడమని శివుణ్ణి వేడుకున్నారు. శంఖచూడుడు మొదలైన దానవులను తాను చంపుతానని మాట ఇచ్చి, శివుడు వారిని పంపేశాడు.

ఈ సంగతి తెలిసి నారదుడు శంఖచూడుడి వద్దకు వెళ్ళి, "నిన్ను చంపుతానని శివుడు ఋషులకు మాట ఇచ్చాడట. అయిన హఠాత్తుగా రుద్రగణాలతో వచ్చి పడేదాకా చూస్తూ ఊరుకోక, ముందు నువ్వే సర్వసైన్యాలతో దాడి వెళ్ళి కైలాసాన్ని ముట్టడించు. శివుణ్ణి జయించు," అని సలహా ఇచ్చి వెళ్ళిపోయాడు.

శంఖచూడుడు నారదుడి మాటప్రకారం తన సేనలతో వెళ్ళి, కైలాసాన్ని ముట్టడించాడు. అది చూసి శివుడు అతనితో యుద్ధం చెయ్యటానికి భద్రకాళిని, వీరభద్ర గణాలనూ, కుమార గణాలనూ నందిచేత పంపించాడు. రుద్రగణాలకూ, దానవ సేనలకూ యుద్ధం ప్రారంభమయింది.





వజీర్ల కుట్ర

ఒకానొక సుల్తాను ఆస్థానంలో పదిమంది వజీర్లు ఉండేవారు. వాళ్ళ దృష్టి ఎప్పుడూ సుల్తాను ఖజానా నుంచి ధనం కాజేయటం మీదా, స్వార్థం కోసం ప్రజలను పీడించటంలోనూ నిమగ్నమయి ఉండేది. ఆ కారణం వల్ల, కొంతకాలానికి రాజ్యంలో పాలనా వ్యవహారాలు దెబ్బతిన్నాయి.


సమయం చూసి, పొరుగు రాజు సుల్తాను మీద దాడి జరిపాడు. వజీర్లు కొందరు ఆ రాజు దాడి జరపటానికి సాయపడ్డారు!

కోట శత్రువుల వశమైన తరవాత, సుల్తానుకు దాడి విషయం తెలియ వచ్చింది. ఆ చీకటిలోనే, సుల్తాను, భార్యనూ, రెండేళ్ళ కొడుకునూ తీసుకుని, రహస్యమార్గం గుండా కోటను వదిలి గుర్రం మీద పారిపోయాడు.

ఒకరాత్రీ, పగలూ ప్రయాణం చేసి సుల్తానూ ఆయన భార్యా ఎడారి ఒడ్డున ఉన్న ఒక చిన్న రాళ్ళగుట్టను చేరుకుని, దాపులనున్న వాగులో నీళ్ళు తాగి, అక్కడే విశ్రాంతి తీసుకోసాగారు.

వారికి హఠాత్తుగా పరుగులు తీస్తూ వస్తున్న గుర్రాల గిట్టల చప్పుడు వినిపించింది. ఆ క్షణంలో ఏమి చేయటానికి తోచక, సుల్తాను బిడ్డను అక్కడే వదిలి, భార్యను మాత్రం చేయిపట్టి లాక్కుని పొదలచాటుకు వెళ్ళి దాక్కున్నాడు. బందిపోట్లయినా, శత్రుసైనికులయినా పసికందును ఏమీ చేయరని ఆయన అనుకున్నాడు. పైగా బిడ్డను తమతో తీసుకుపోతే, అతడు అరిచి తమ ఉనికిని బయటపెట్టగలడని ఆయన భయపడ్డాడు.

కొంతసేపటికి కొందరు బందిపోటు దొంగలు గుర్రాల మీద అక్కడికి వచ్చారు. నిర్మానుష్యమైన ఆ స్థలంలో అందమైన పసిబిడ్డను చూడగానే, వాళ్ళ నాయకుడు



పరమానందంతో అతన్ని తీసుకుని వెళ్ళిపోయారు.

సుల్తానూ, భార్యా పొదల మాటునుంచి బయటికి వచ్చి, అక్కడ తమ బిడ్డ లేకపోవడం చూసి దిగ్భ్రాంతి చెందారు. సుల్తాను భార్య బోరున ఏడ్వసాగింది. సుల్తాను, "మనం ఇలా ఎంతకాలం ప్రాణాలతో ఉండగలమో, ప్రస్తుతం మనకే తెలియదు. ఈ దుస్థితిలో మన బిడ్డను ఎవరో ఎత్తుకుపోయారు. ఎక్కడో ఒకచోట మన బిడ్డ క్షేమంగా ఉండాలని ప్రార్థించడం తప్ప మనం ఇప్పుడు చేయగలిగిందేమీ లేదు," అని భార్యను ఓదార్చాడు.

మరి కొన్నాళ్ళకు ఆ దంపతులు ఒక బంధువు ఇంటికి చేరారు. ఆయన కూడా పెద్ద సైన్యం గల ఒక సుల్తాను. కొన్నేళ్ళు గడిచిన తరవాత సుల్తాను మంచిసమయం చూసి, బంధువు సైన్యంతో బయలుదేరి వెళ్ళి, శత్రువును చంపి మళ్ళీ తన కోటను చేజిక్కించుకున్నాడు.

ఆ తరవాత, కొన్నేళ్ళక్రితం మార్గమధ్యంలో పోగొట్టుకున్న కుమారుడి ఆచూకీ తెలుసుకోడానికి సుల్తాను ఎంతగానో ప్రయత్నించాడు. కాని ప్రయోజనం లేకుండా పోయింది.

ఒకసారి కొందరు వ్యాపారులు ఒంటెల మీద ఎడారిలో వెళుతున్నప్పుడు బందిపోటు దొంగలు వాళ్ళ మీద పడ్డారు. వ్యాపారులు వాళ్ళతో తెగించి పోరాడారు. రెండు వైపులా కొందరు మరణించినప్పటికీ, వ్యాపారులు కొందరు బందిపోట్లను బంధించి తెచ్చి సుల్తానుకు అప్పగించారు.

వ్యాపారుల ధైర్యసాహసాలను సుల్తాను మెచ్చుకుని, వాళ్ళకు విలువైన కానుకలు బహూకరించి, దొంగలకు మరణశిక్ష విధించాడు.


దొంగలను వధ్యస్థలానికి తీసుకుపోతున్నప్పుడు, సుల్తాను దృష్టి యువకుడైన ఒక దొంగ మీద పడింది. ఆ యువకుడి అందమైన రూపురేఖలు, మంచి

ముఖలక్షణాలు ఆయన్ను ఆకర్షించాయి. ఆ యువకుణ్ణి దగ్గరకు పిలిచి, "ఎవరు నువ్వు? నీ పేరేమిటి?" అని అడిగాడు సుల్తాను.

"బందిపోట్ల నాయకుడి కొడుకును. నా పేరు అజరుద్దీన్," అన్నాడా యువకుడు.

"నా ఆస్థానంలో ఉద్యోగం ఇస్తాను, చేస్తావా?" అని అడిగాడు సుల్తాను.

"చేస్తాను. ఇకమీదట దొంగతనాల జోలికి పోను. మీ దయకు పాత్రుడుగా వుంటాను." అన్నాడు అజరుద్దీన్ వినయంగా.



అజరుద్దీన్ సుల్తాను ఆస్థానంలో ఉద్యోగంలో చేరి, అనతికాలంలోనే అతని ప్రేమకు పాత్రుడయ్యాడు. కర్తవ్యనిర్వహణలో అతను ఇతరులకు ఆదర్శప్రాయంగా మెలగసాగాడు. క్రమక్రమంగా ఎదిగి అతను ఆస్థాన కోశాధికారి అయ్యాడు. తగిన కారణం చూపి, అతని అనుమతి పొందనిదే ఖజానా నుంచి ఎవరూ చిల్లి గవ్వకూడా తీయలేక పోయారు.

వృద్ధులైన వజీర్లకు ఈ పరిస్థితి ఎంతో ఇబ్బంది కలిగించింది. అంతవరకు వాళ్లు సంస్థానం ఖజానాను, తమ సొంత ఖజానాగా భావించి, కావలసినంత ధనం తీసుకుని ఇష్టానుసారం ఖర్చు చేసుకునే వారు. ఇప్పుడు అజరుద్దీన్ వాళ్ళకు అడ్డంగా నిలిచాడు. ఎలాగైనా ఈ అడ్డును తొలగించాలని వాళ్ళు పథకం ఆలోచించ సాగారు.

సుల్తాను భవనంలో లేని సమయం చూసి, వజీర్లు అజరుద్దీన్‌ను విందుకు ఆహ్వానించారు. విందులో భోజనాలయ్యాక అతనిచేత బాగా ద్రాక్షసారాయం తాగించారు. దాని కారణంగా అతను స్పృహ తప్పినస్థితిలో ఉన్నప్పుడు, అతన్ని మోసుకుపోయి సుల్తాను శయనించే పడక మీద పడుకోబెట్టి వచ్చారు.

అర్ధరాత్రి దాటాక, సుల్తాను శయన మందిరానికి వచ్చి, తన పడక మీద ఎవరో పడుకుని ఉండటం చూసి ఆగ్రహం



"అవును, అవును." అన్నారు ఇతర వజీర్లు.

అజరుద్దీన్, ఇంకా స్పృహ తప్పిన స్థితిలోనే ఉన్నాడు. అతన్ని కొందరు నౌకర్లు పడక మీది నుంచి కిందికి లాగారు. వజీర్లు అతన్ని చూసి, "ఓహో! సుల్తాను కన్న నేనే గొప్పవాణ్ణని గొప్పలు చెప్పుకునేవాడికి తగిన శాస్తి జరిగింది, ప్రభూ!" అన్నారు సంతోషంగా.

అజరుద్దీన్ ముఖం చూడగానే సుల్తాను ఆశ్చర్యం చెందాడు. అయినా ఆ స్థితిలో ఆయన తన ఆజ్ఞను ఉపసంహరించుకో లేక ఊరుకున్నాడు.

మర్నాడు సూర్యోదయానికి ముందే, వధ్యస్థానంలో జనం గుమిగూడారు. భటులు అజరుద్దీన్‌ను అక్కడికి తీసుకు వచ్చారు. అప్పుడు జనం నుంచి ఒక ముసలివాడు ముందుకు వచ్చి, "నాయనా, నువ్వు ప్రాణాలతోనే ఉన్నావా? నేను అన్నాళ్ళు బతికింది నిన్ను ఈ స్థితిలో చూడడానికా?" అని అజరుద్దీన్‌ను పట్టుకుని ఏడ్వసాగాడు.

ఆ సమయంలో పదిమంది వజీర్లూ అక్కడే ఉన్నారు. ఆ ముసలివాడు తప్పకుండా బందిపోట్ల నాయకుడై ఉంటాడని వాళ్ళు పసిగట్టారు. దాన్ని బంధించమని ఆజ్ఞాపించి, ప్రధాన వజీరు అక్కడ్నించి

చెందాడు. అక్కడ పడుకున్నది ఎవరో చూడమని నౌకర్లను కేక వేశాడు.

"ఎవరో బాగా తాగి స్పృహతప్పి ఉన్నాడు," అన్నారు నౌకర్లు.

ఏం జరుగుతుందో చూడాలని వాళ్ళలానే పొంచి ఉన్న వజీర్లు అక్కడికి వచ్చి, "ప్రభువులవారి పడకమీద ఎవరో దిక్కుమాలినవాడు పడుకుని ఉండటం సహించరాని, కనీ వినీ ఎరుగని అపచారం," అన్నారు సుల్తానుతో.

"ఆ నీచుణ్ణి వధించండి," అన్నాడు సుల్తాను కోపావేశంతో.

"అదే న్యాయసమ్మతం," అన్నాడు ప్రధాన వజీరు.

వెళ్ళగు మీద పోయి సుల్తానుకు ఈ వార్తను అందజేశాడు. సుల్తాను కూడా వధ్యస్థలానికి వచ్చాడు.

సుల్తానును చూడగానే బందిపోటు దొంగల నాయకుడు ఆయన పాదాలు పట్టుకుని, "ప్రభూ, దొంగనైన నన్ను చంపి, నా బిడ్డను వదిలివేయండి. నా బిడ్డ దేవదూత, వాడు నాకు దేవుడి వర ప్రసాదం," అని ప్రార్థించసాగాడు.

"ప్రతి తండ్రీ, తన బిడ్డను దేవుడి వరప్రసాదంగానే భావిస్తాడు," అన్నాడు ప్రధాన వధికుడు పరిహాసంగా.

"ప్రభూ, అతడు దేవదూత కాకుంటే, నిర్మానుష్యమైన కొండప్రాంతంలో నాకెలా లభిస్తాడు? మీరందరూ అనుకున్నట్టు అజరుద్దీన్ నా సంతానం కాదు. అతడు నాకు ఒక కొండప్రాంతంలో దొరికాడు." అన్నాడు దొంగలనాయకుడు.

"కొండప్రాంతంలోనా? ఎప్పుడు? ఏ కొండప్రాంతంలో?" అన్నాడు సుల్తాను ఆశ్చర్యంగా.

దాదాపు ఇరవైయేళ్ళ కిందట రెండేళ్ళ శిశువుగా అతనెలా తనకు దొరికిందీ వివరించాడు బందిపోట్ల నాయకుడు. అతని మాటల నుంచి సుల్తాను తను పోగొట్టుకున్న తన కుమారుడే అజరుద్దీన్ అని గ్రహించాడు. సుల్తాను ఆనంద బాష్పాలతో అజరుద్దీన్ను కౌగిలించుకున్నాడు. అతని ద్వారా వజీర్లు చేసిన కుట్ర సుల్తానుకు తెలియవచ్చింది.

"ఆ దుర్మార్గులను ఎత్తయిన కొండ శిఖరం మీది నుంచి కిందికి తోసి చంపండి," అని ఆజ్ఞాపించాడు సుల్తాను.

"వాళ్ళు ఆ కుట్ర చేయకపోయుంటే మీరు నన్ను గుర్తుపట్టేవారు కాదుగదా! వాళ్ళ కుట్ర మనకు మేలే చేసింది." అన్నాడు అజరుద్దీన్ తండ్రితో.

"అయితే వాళ్ళను కారాగారంలో బంధించండి." అని ఆజ్ఞాపించాడు సుల్తాను.

తరవాత తండ్రీ కొడుకులు ప్రజారంజకంగా చిరకాలం పరిపాలన జరిపారు.





[గత సంచిక తరువాయి]

రాజుగారు దైవజ్ఞులను పిలిపించి, "నాకు కుమారుడు కలిగినప్పుడు అతనిలో అనేక శుభలక్షణా లున్నాయని, అరిష్టా లేమీ రావని మీరు చెప్పారు. నా కొడుకు అవిటి వాడు. పుట్టు చెవిటి, పుట్టు మూగ! మీ మాటలు ఒకేలాగా అబద్ధమయాయి. దీని కేమంటారు?" అని అడిగాడు.

"మహారాజా, మీరు ఎన్నో వ్రతాలు చేసి లేక లేక కొడుకును కని ఆనందంలో ఉన్న సమయంలో ఆ కొడుకు అదృష్ట హీనుడని చెప్పటానికి మాకు నోరు రాలేదు. అందుచేత అబద్ధం చెప్పాం!" అన్నారు దైవజ్ఞులు.

"అయితే ఇప్పుడేం చెయ్యాలి?" అన్నాడు రాజు.

"అయ్యో, ఈ కుర్రవాడు జీవించి ఉండటం వల్ల మీకూ మీ రాజ్యానికీ, మహారాణి గారికి అపద తప్పదు. అందు చేత, అశుభప్రదమైన రథానికి, అశుభ లక్షణాలు గల గుర్రాలను కట్టి, అందులో ఈ కుర్రవాణ్ణి పెట్టి, పడమటి ద్వారం గుండా శ్మశానానికి తీసుకుపోయి అక్కడ పాతిపెట్టించండి!" అన్నారు దైవజ్ఞులు.

అమాత్యులకు చెప్పి రాజు అలాగే చేయించదలచాడు. ఈ సంగతి విని చంద్రాదేవి రాజువద్దకు వెళ్ళి, "మహా రాజా, నా కొక వరం ఇస్తానని వెనక వాగ్దానం చేశారు. ఇప్పుడావరం ఇవ్వండి," అన్నది. రాజు సరే నన్నాడు. "అయితే నా కొడుకుకు రాజ్యాభిషేకం చెయ్యండి!" అన్నది రాణి.

"అది సాధ్యమయేపనికాదు. నీకొడుకు అరిష్టజాతకుడు!" అన్నాడు రాజు.

"యావజ్జీవం కాకపోయినా ఏడేళ్ళ పాటు రాజ్యం చేయనివ్వండి," అన్నది

రాణి. రాజు వచ్చకావచ్చాడు. ఆఖరుకు ఏడు రోజులపాటు రాజును చెయ్యటానికి ఒప్పుకున్నాడు.

చంద్రాదేవి వెంటనే తన కుమారుడికి తగిన వస్త్రాభరణాలు తొడిగించింది; నగర మంతా అలంకరించి, ఆ రోజునుంచి తేమియుడు మహారాజు పరిపాలన ఆరంభ మవుతున్నదని చాటింపు వేశారు.

ఆ రాత్రి యావత్తూ చంద్రాదేవి తన కొడుకు వద్దిర కూచుని, "నాయనా, నీ కోసం పదహారేళ్ళపాటు నేను కన్ను మూయలేదు. ఏడ్చి ఏడ్చి నా కళ్ళు కాయలు కాశాయి. నువ్వు అవిటివాడివి కావు. నాకు తెలుసు. నాకోసమైనా లేచి తిరుగు, నాయనా!" అని ఎంతో బతిమా లింది. కాని తేమియుడిలో ఎంతమాత్రం చైతన్యం లేదు.


ఈ విధంగా ఆరు రోజులు గడిచాయి. రాజు తన సారథి అయిన సునందుణ్ణి పిలిచి, "రేపు లోపల అత్యుత్తమమైన రథానికి అశుభ లక్షణాలు గల గుర్రాలను పూన్చి సిద్ధం చెయ్యి. తరవాత తేమియుణ్ణి అందులో పెట్టుకుని పడమటి ద్వారం గుండా శ్మశానానికి తీసుకుపో. అక్కడ నేల లోతుగా ఒక గొయ్యి తవ్వి, అందులో తేమియుణ్ణి పడవేసి పూడ్చి, స్నానం చేసి రా!" అని ఆజ్ఞాపించాడు.



ఆఖరు రాత్రి చంద్రాదేవి తన కొడుకు మీద పడి ఏడుస్తూ, "రాజుగారు నీ మరణానికి ఉత్తరువు ఇచ్చారు. నీ ఆయుష్షు రేపటితో ముగిసింది, తండ్రీ!" అని ఏడ్చింది.

ఈ మాట వినగానే బోధిసత్వుడికి పరమానందమయింది. "పదహారేళ్లు నేను చేసిన కృషి ఫలించబోతున్నది గదా!" అనుకున్నాడు. తన తల్లి గుండె పగిలి ఏడుస్తున్నదని తెలిసి కూడా ఆమెను ఊరడించటానికైనా నోరు విప్పలేదు.

తెల్లవారుతూనే సారథి సునందుడు రథం సిద్ధం చేసి తెచ్చి తలవాకిట నిలబెట్టి లోపలికి వచ్చి, రాణితో, "అమ్మా, తమరు



తెలియనిదేమున్నది? రాజాజ్ఞ నిర్వర్తించాలి!" అన్నాడు. చంద్రాదేవి తన కుమారుడిపై బడి ఏడవసాగింది. సారథి తేమియుణ్ణి తన చేతులతో ఎత్తుకుని రథంలో పెట్టి, పడమటి ద్వారానికి పోతున్నాననుకుంటూ తూర్పు ద్వారం కేసి వెళ్ళాడు.

తూర్పుద్వారం దాటి రథం మూడు యోజనాలు వెళ్ళేదాకా ఆగలేదు. అక్కడ సునందుడికి ఒక అడవి, దాని సమీపంగా రుద్రభూమి ఉన్నట్టు భ్రమ కలిగింది. వెంటనే అతను రథం దిగి, తేమియుడి నగలు వొలిచి మూటగట్టి, ఒకచోట నేల చదరంగా గుంట తవ్వ నారంభించాడు.

"పదహారేళ్ళుగా చలనం లేని నా అవయవాలకు ఇప్పుడు పని తగిలింది," అనుకుంటూ బోధిసత్వుడు లేచి నిలబడి తన చేతులను రుద్దుకున్నాడు. చేతులతో రెండు కాళ్ళూ రుద్దుకున్నాడు, రథంనుంచి దిగి అటూ ఇటూ నడిచి చూసుకున్నాడు. తనకేమాత్రం బలం ఉన్నదో చూడటానికి రథాన్ని వెనకనుంచి పట్టుకుని ఎత్తాడు. అది బెండులాగా లేచింది.

తరవాత అతను గుంట తవ్వే సునందుడితో, "ఏమోయ్, అంత శ్రద్ధగా గుంట తవ్వుతున్నావు: ఎందు కేమిటి?" అన్నాడు.

"మా రాజుగారి కొడుకు వెర్రివాగుల వాడు, వికలాంగుడు, మూగి, చెవిటి. అందుచేత అక్కడ గుంట తవ్వి పూడ్చి రమ్మన్నారు!" అన్నాడు సునందుడు, వెనక్కు తిరిగి చూడకుండానే.

"సరిగా చూడు. నేను వికలాంగుణ్ణి కాను, చెవిటివాణ్ణి కాను. నన్ను పాతేస్తే నీకు మహాపాతకం చుట్టుకుంటుంది!" అన్నాడు బోధిసత్వుడు. సారథి తల పైకెత్తి రాజకుమారుణ్ణి చూసి నిర్ఘాంతపోయి, "మీ రెవరు? మీ పేరేమిటి? మీ తండ్రిగారి పేరేమిటి?" అన్నాడు.

బోధిసత్వుడు నిజమే చెప్పాడు. కాని సారథి నమ్మలేకపోయాడు. అతను రథం

పక్కకు వెళ్ళి, అందులో రాజకుమారుడు గాని, అతని నగరం గాని, లేకపోవటం చూసి, ఆ తరవాత నిజం తెలుసుకుని, బోధిసత్వుడి కాళ్ళ మీదపడి, "మహారాజా, అలా అయితే మీరు దిక్కుమాలిన అడవికి రావటం దేనికి? నగరానికి పదండి, హాయిగా రాజ్యం చేద్దురుగాని!" అన్నాడు.

"నాకు రాజ్యమూ, వైభవమూ వద్దు. వాటికోసమై నేను ఎన్నో పాపాలు చేయవలసి ఉంటుంది," అన్నాడు బోధిసత్వుడు.


"అలా కాదు, మహారాజా! మిమ్మల్ని తీసుకువెళితే మీ తండ్రిగారూ, తల్లిగారూ, ప్రజలూ ఎంతో ఆనందించి నాకు అంతులేని బహుమానాలిస్తారు!" అన్నాడు సారథి.


"పిచ్చివాడా, నాకిక ఎవరి సంతోషంతోనూ పనిలేదు. ఈ రోజు నా జన్మ తరించింది! నేను సంపూర్ణ మానవుణ్ణి అయాను!" అన్నాడు బోధిసత్వుడు.

"అయితే తమరు ఇంత కాలమూ మూగగా, చెవిటిగా ఎందుకు నటించారు, మహారాజా?" అని అడిగాడు సారథి.

"ఒకప్పుడు నేను రాజరికమూ, ఆ తరవాత ఘోర నరకమూ అనుభవించిన వాణ్ణి. మళ్ళీ రాజరికం సంప్రాప్తమవుతుందన్న భయంతో నా నోరు కట్టుబడింది. నేను వింటూండగా నా తండ్రి నిర్దయగా దొంగలకి క్రూరమైన శిక్ష విధించాడు. ఆ తరవాత నాకు చెవులు పోయినట్టు అయింది; నేను వెర్రిబాగులవాణ్ణి అయిపోయాను. ఈ జీవితం బుద్బుదప్రాయమూ, దుఃఖమయమూ అని గ్రహించినవాడు దీనికోసం ఆరాటపడి ఆగ్రహిస్తారా? దీనికోసం ఆరాటపడి దండిస్తారా? ఈ సత్యం తెలియక మానవులు అజ్ఞానంలో పడిపోతారు గాని!" అన్నాడు బోధిసత్వుడు.

అన్నాడు సారథి, "మహారాజా, నన్ను కూడా మీతో రానివ్వండి!" అన్నాడు.





"అలా కాదు. ఈ రథం రాజాగారిది. దాన్ని రాజాగారికి వప్పగించు. నీ ఋణాను బంధాలు అన్నీ తవిగేసుకుని సన్యాసం పుచ్చుకో. అంతదాకా నువ్వు స్వతంత్రుడివి కావు!" అన్నారు బోధిసత్వుడు.

తాను నగరంలోకి వెళ్ళగానే రాజ కుమారుడు తన దారిన అరణ్యంలోకి వెళ్ళిపోతాడని భయపడి సారథి, "స్వామి, నేను తిరిగి వచ్చేదాకా ఇక్కడే వుంటానని మాట ఇయ్యండి. రాజాగారిని తీసుకు వస్తాను. ఆయన మిమ్మల్ని చూసి చాలా ఆనందపడతారు!" అన్నాడు.

బోధిసత్వుడు, అతను కోరిన ప్రకారం అక్కడే ఉంటానని మాట ఇచ్చారు.

సారథి అతని పాదాలు కళ్ళకు అద్దుకుని బయలుదేరాడు.

తన కుమారుడు లేకుండా రథం తిరిగి వస్తూవుండటం చంద్రాదేవి కిటికీలో నుంచి చూసి భోరున ఏడ్చింది. ఆమె సారథిని పిలిపించి, "ఏం, నాయనా, నా కొడుకు ఆఖరు క్షణంలోనైనా నోట ఒక్క మాట పలకలేదా? వాడు కాళ్ళూ చేతులూ తన్నుకోలేదా?" అని అడిగింది.

"ఆయన మూగవాడూ, అవిటివాడూ ఎందుకయ్యాడు, తల్లీ? రాజరికానికి భయపడి అలా నటించాడు! ఆయన గొంతు కంచుగొంతు! ఏమి తెలివైన మనిషి! సులభంగా బతకటం ఇష్టంలేక కష్టమైన మార్గం తొక్కాడు. ఎందుకో? మీరే చూస్తారుగా!" అంటూ సారథి జరిగినదంతా చంద్రాదేవికి చెప్పాడు. ఆవిడ దుఃఖాశ్రువులు ఆనందాశ్రువులుగా మారాయి. ఆమె వెంటనే ఈ సంగతి రాజుకు తెలిపింది.

రాజుకు కాలు నిలవలేదు. తన కుమారుణ్ణి చూడటానికి ఆయన బ్రహ్మాండమైన పరివారాన్ని తోడుచేసి బయలుదేరాడు. వారంతా వచ్చి చేరేలోగా ఇంద్రుడు బోధిసత్వుడికి ఒక మంచి పర్ణశాల నిర్మించమని విశ్వకర్మను ఆజ్ఞాపించాడు. రాజూ సపరివారంగా ఈ పర్ణశాలవద్దకే వచ్చారు.

బోధిసత్వుడు తన తండ్రికోసం ఒక ఆసనం వేయించాడు. కాని రాజు దానిపై కూచోక, కొడుకుపై గల గౌరవభావం కొద్దీ కిందనే కూచున్నాడు. ఆయన తన కొడుకును ఎలాగైనా తీసుకువెళ్ళాలనే ఉద్దేశంతో, "నాయనా, నీకీ కష్టాలు ఏమిటి? కటిక నేలమీద పడుకోవడ మేమిటి? ఆకులూ అలములూ తినట మేమిటి? బోలెడన్ని సౌధాలున్నాయి. దాసదాసీ జనం వున్నారు. రాజ్యం ఉన్నది. వచ్చి హాయిగా ఏలుకో!" అన్నాడు.

"నువ్వు చెప్పేవన్నీ మాసిపోయే సుఖాలు. నాకు వాటితో పని లేదు. మనం రాజ్యాలను సింహాసనాలను గురించి ఆలోచిస్తూనే వుంటాం, మనకోసం ఒకటి పొంచి వుంటుంది, ఒకటి తన పని తాను చేసుకుపోతూంటుంది, మూడవది ఆదను కనిపెట్టి వేటు వేస్తుంది. పొంచి వుండేది వృద్ధాప్యం; తన పని తాను చేసుకు పోయేది కాలం; వేటువేసేది మృత్యువు." అన్నాడు బోధిసత్వుడు.

"నీ మాటలు వింటూంటే నాకు జీవితం మీద రోత పుడుతున్నది. నాకు రాజ్యం వద్దు. నేను తపస్సు చేసుకుంటాను. నువ్వు నా బదులు రాజ్యం ఏలు!" అన్నాడు రాజు.

"అన్నీ త్యజించినవాడికి, నాకు ఏ రాజ్యం మటుకు దేనికి?" అంటూ బోధిసత్వుడు అక్కడ చేరిన వారందరికీ జీవిత పరమార్థం బోధ చెయ్యసాగాడు. అతని బోధలు వినటానికి నగరంయావత్తూ వచ్చింది. కాలక్రమాన అందరూ సన్యసించి నగరాన్ని పాడుపెట్టారు.

కాశీరాజు సన్యసించాడని తెలియగానే బోధిసత్వుడి బోధలు వినటానికి మరొక రాజు వచ్చాడు. ఆయన వెంట ప్రజలు కూడా వచ్చారు. ఈ విధంగా మూడు రాజ్యాలు పాడుపడిపోయాయి. ఆ రాజ్యాలలో వున్న జంతువులన్నీ, వన్యమృగాలుగా మారాయి. అక్కడి నగరాలలోని సంపదకు మట్టికున్న విలువ కూడా లేకుండాపోయింది.





రాజసత్కారం


ఒక గ్రామంలో గోవిందు అనే యువకు డుండేవాడు. అతని బుద్ధి సునిశితమైనది. కాని మనిషి చాలా దుర్బలుడు. గ్రామ జీవితంలో శరీర శ్రమకు ఎక్కువ విలువ ఉంటుంది గనుక, గోవిందుడు పనికి మాలినవాడుగా పరిగణించబడుతూ ఉండేవాడు. అతని అన్న, వదినె అతన్ని చూసి, ఏ పనీ చెయ్యలేనివాడని చాలా విసుగు చెందుతూ ఉండేవారు. కాని గోవిందుడు ఊళ్ళోవాళ్ళకు అప్పుడప్పుడూ చాలా మంచి సలహా లిస్తుండేవాడు. ఆ సలహాలవల్ల వాళ్ళకు లాభం కలుగు తూండేది. వాళ్ళు గోవిందుని అన్నతో, "మీ గోవిందుడు నిజంగా చాలా తెలివి గలవాడు," అనేవాళ్ళు.

తన తమ్ముడి తెలివితేటలను గురించి ఊళ్ళోవాళ్ళు పొగుడుతుండటం కూడా అన్నకు విసుగెత్తించింది. ఒకనాడతను, "గోవిందుడు అంత తెలివిగలవాడైతే రాజ సభకు వెళ్ళి సన్మానం పొందరాదూ? ఇక్కడ కూర్చోవటం దేనికి?" అన్నాడు.

"అంత ప్రయోజకుడైతే ఇంక లేనిదే ముంది?" అన్నది వదినె.

ఈ మాటలు గోవిందుడు విన్నాడు. అతనికి రాజసన్మానం పొందాలనిపించింది. ఉగాదినాడు రాజుగారు దర్బారు చేసి, పౌరులను కొన్ని ప్రశ్నలడుగుతారు. వారికి బహుమానాలు లభిస్తాయి. ఉగాది దగ్గరలోనే ఉన్నది. ఆ రోజుకు గోవిందుడు రాజధానికి చేరుకుని రాజసభకు వెళ్ళాడు.

రాజుగారి ప్రశ్నలకు సమాధానాలు చెప్పటానికి సిద్ధంగా ఉన్నవారిని ఒక ప్రత్యేక స్థలంలో కూర్చోబెట్టారు. రాజుగారు వాళ్ళను సాధారణమైన ప్రశ్నలే అడిగారు.



"మన రాజ్యంలో సత్యసంధులు ఎంత మందున్నారు?" అన్నది ఆయన మొదటి ప్రశ్న.

రాజ్యంలో సుమారు ఒక లక్షమంది సత్యసంధులని ఒకరూ, జనాభాలో సగ వంతు మంది సత్యసంధులు ఉంటారని ఇంకొకరూ ఇలా రకరకాల సమాధానాలు చెప్పారు.

"మీరెంత గాలింపు చేసే అయిదు వందలమందీ సత్యసంధులే," అన్నాడు గోవిందుడు.

"ఎలా చెప్పగలవు?" అన్నాడు రాజు.

"వారిలో సత్యసంధుడు కానివాడుంటే మీరు వాణ్ణి ఎప్పుడో చంపేసి ఉందురు," అన్నాడు గోవిందుడు.

రాజుగారు ఇంకో ప్రశ్న వేశారు: "నా కిష్టమైన బట్టలు ఎలా చిరుగుతాయి?"

"ప్రజలు మీకు కానుక పెడతారు," "పత్తిమంచి వస్తాయి," ఇలా తలా ఒక విధంగా సమాధానాలు చెప్పారు.

"పనితనం తెలిసిన నేతగాళ్ళు మీ కిష్టమైన బట్టలు నేసిపెడతారు," అన్నాడు గోవిందుడు.

"ఎవరూ నమ్మలేని అబద్ధం చెప్పాలి," అని రాజు అడిగాడు.

"నాకు చాలా తలనొప్పిగా ఉంది," అన్నాడొకడు.

"నేను గాలిలో ఎగిరాను," అన్నాడు మరొకడు.

"నా కాళ్ళు విరిగి మళ్ళీ అతుక్కున్నాయి," అన్నాడింకొకడు.

"ఈ సభలో ఉన్నవాళ్ళందరూ గేదెలు," అన్నాడు గోవిందుడు.

ఈ విధంగా కొంతసేపు వినోద కాలక్షేపం జరిగాక రాజుగారు సభలో కొందరికి బహుమానా లిచ్చారు. గోవిందుడికి కూడా బహుమానం వచ్చింది. కాని ఏమంత గొప్ప బహుమానం కాదు. తాంబూలంలో ఒక బంగారు కాసూ, ఒక జత మంచి బట్టలూ ఇచ్చారు. రాజుగారు ప్రత్యేకంగా చేస్తున్న విందులో భోజనం

లేని వెళ్ళమని గోవిందుణ్ణి కూడా ఆహ్వానించాడు.

గోవిందుడు పని చాలించగానే తనకు రాజుగారిచ్చిన బట్టలను మరెవరికో ఇచ్చేసి తాను కట్టుకున్న బట్టలతోనే భోజనానికి వచ్చాడు. అతను తప్ప మిగిలినవాళ్ళంతా రాజుగారు పెట్టిన కొత్త బట్టలు కట్టుకున్నారు. భోజనం దగ్గిర కూడా అతను మామూలుగా తాను తినే పచ్చడి మెతుకులూ, మజ్జిగా మాత్రమే తిన్నాడు; మంచి మంచి భక్ష్యాలూ, కూరలూ, పాయసాలూ ముట్టలేదు.

గోవిందుడి వింత చర్యలను గురించి రాజుగారికి వార్త వెళ్ళింది. ఆయన గోవిందుణ్ణి పిలిపించి, "నేను బహుమానంగా ఇచ్చిన కొత్త బట్టలు కట్టుకున్నావు కావు. భోజనం దగ్గిర కూడా మంచి మంచి వంటకాలేవీ ముట్టుకున్నావు కావట. అది రాజావమానం కాదా?" అని అడిగాడు.

"మహారాజా, నేను పేదవాణ్ణి. తను మంచి బట్టలిచ్చారని కట్టుకున్నానంటే వాటు తిరిగి మామూలు బట్టలు కట్టాలో బుద్ధి పుట్టదు. అందుచేత వాటిని దానం చేశాను. రోజూ పచ్చడి మెతుకులు తిని, గంజినీళ్ళు తాగే నాలోని వాడు పంచభక్ష్య పరమాన్నాలు రుచి మరిగితే ఐశ్వర్యాల లాగి పెద్ద రకరకాల దుర్బుద్ధులూ తల ఎత్తుతాయి. అందుచేత నా ఆహారానికి తగినట్టుగానే ప్రవర్తించాను. రాజావమానం చేయదల్చుకున్న దుర్బుద్ధి నాలో ఏ కోశానా లేదు," అన్నాడు గోవిందుడు.

"నే నిచ్చిందిన బంగారు నాణెం కూడా దానం చేశావా?" అని రాజు అడిగాడు.

"లేదు, మహారాజా, నన్ను పోషించే నా అన్న కిద్దామని దాన్ని భద్రంగా నా దగ్గరే ఉంచుకున్నాను," అన్నాడు గోవిందుడు.

గోవిందుడి సద్బుద్ధికి రాజుగారు ఎంతో మెచ్చుకుని, అతనికి వెయ్యి బంగారు మొహరీ లిచ్చి, అతనికి తన ఆస్థానంలో మంచి ఉద్యోగం కూడా వేయించాడు.



అమెరికా రాకూన్

[illegible]

[illegible]

[illegible]

[illegible]

[illegible]



ఫోటో వ్యాఖ్యల పోటీ :: బహుమానం రు. 50 లు

ఈ ఫోటోల వ్యాఖ్యలు 1986 జనవరి నెల సంచికలో ప్రకటించబడును.



M. Natarajan



M. Natarajan

★ పై ఫోటోలకు సరిపోయే వ్యాఖ్యలు ఒకటి రెండు మాటలలో గాని, చిన్న వాక్యంలోగాని ఉండాలి. (రెండు వ్యాఖ్యలకూ సంబంధం ఉండాలి.) ★ నవంబర్ నెల 15వ తేదీలోగా వ్యాఖ్యలు మాకు చేరాలి. ★ మాకు వచ్చిన వ్యాఖ్యలలో అత్యుత్తమమైనవి పంపినవారికి (రెండు వ్యాఖ్యలకు కలిపి) రు. 50/-లు బహుమానం. ★ వ్యాఖ్యలను విడిగా పోస్టుకార్డుపైన రాసి, ఈ అడ్రసుకు పంపాలి:– చందమామ ఫోటో వ్యాఖ్యల పోటీ, మద్రాసు-26

సెప్టెంబర్ నెల పోటీ ఫలితాలు

మొదటి ఫోటో: ప్రమాదంతో ఆరంభం   రెండవ ఫోటో: సంబర సంరంభం

పంపినవారు: కె. శ్రీనివాస్, 5-1-103 [illegible], ఖమ్మం.

బహుమతి మొత్తం రు. 50/-వీరికి పంపబడుతుంది.

మీకు తెలుసా? సమాధానాలు

1. [illegible] 2. [illegible] 3. [illegible] 4. [illegible] 5. [illegible]

Printed by B.V. REDDI at Prasad Process Private Ltd., 188 N.S.K. Salai, Madras 600 026 (India) and Published by B. VISWANATHA REDDI on behalf of CHANDAMAMA PUBLICATIONS, Chandamama Buildings, Vadapalani, Madras 600 026 (India). Controlling Editor: NAGI REDDI.



దీన్ని నోటిలో చప్పరించండి. నాలుకతో గిరగిర
తిప్పండి. మీ నాలుకని దాని





చుట్టూ తిప్పండి.



ఎందుకంటే, దీనిపైన నున్నని,
కమ్మని కారమెల్ ఉంది,
లోపల అసలు సిసలైన క్యాడ్‌బరీస్
డెయిరీ మిల్క్ చాక్లెట్ దాగి వుంది.



మరి సరదాగా రండి, మజాగా
అందుకోండి, మరింత మజాగా
చప్పరించండి!







క్యాడ్‌బరీస్
చాక్లెట్
ఎక్లెయిర్ పాప్స్